నేటి దినపత్రిక
17
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం,1 ఆగస్టు 2024



# విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలి

**– వివిఎస్ఎం వైస్ ప్రెసిడెంట్ ఎం.ఎస్.ఎన్. మూర్తి**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** భవిష్యత్తు రూపకల్పనలో కృత్రిమ మేధస్సు ప్రధాన పాత్ర వహించే రోజులు వచ్చాయని ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యను అభ్యసించాలని వివిఎస్ఎం విద్యాసంస్థల వైస్ ప్రెసిడెంట్ ఎం.ఎస్.ఎన్.మూర్తి అభిలషించారు. వివిఎస్ఎం అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరం లో నూతనంగా ప్రవేశించిన విద్యార్థులకు ఆహ్వాన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మూర్తి మాట్లాడుతూ ఫస్ట్ ఇయర్ నుంచి ప్రణాళికాబద్ధమైన విద్యను అందించడం ధ్యేయంగా తమ సిబ్బంది పనిచేస్తారని ఆయన తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కే.బాలాజీ అధ్యక్షత వహించి మాట్లాడుతూ తల్లిదండ్రులు చేసిన సూచనలు విద్యార్థులకు ఉపయుక్తం కావాలని అన్నారు. ఇంటికి తిరిగి వెళ్ళేవరకు వారు ఎదురుచూస్తారని,వారి నమ్మకాన్ని వమ్ము చేయొద్దని తెలిపారు. సూపరింటెండెంట్ జి.ఎస్.ఎన్.మూర్తి మాట్లాడుతూ కళాశాల ప్రగతి పథాన్ని గుర్తు చేసుకుని విద్యార్థులు గౌరవప్రదంగా మెలగాలని సూచించారు. విద్యార్థులు తమ అభిప్రాయాలను సమావేశంలో తెలియజేశారు. అన్ని విభాగాల హెచ్ఓడి లు, అధ్యాపకులు, సుమారు 600 మంది విద్యార్థులు తరగతుల ప్రారంభ సమావేశంలో పాల్గొన్నారు. మూర్తి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ముంపు బాధితులను తక్షణమే అదుకున్నాం..మంత్రి దుర్గేష్

- నిడదవోలు నరసాపురం రహదారిపై కానూరు వద్ద కల్వర్టు మంజూరు
- ముంపు నివారణకు శాశ్వత చర్యలు
- ఎకో,టెంపుల్, హెరిటేజ్ టూరిజంపై ప్రత్యేక శ్రద్ధ
- విజ్జేశ్వరం నుండి సిద్ధాంతం వరకు ఏటిగట్టుపటిష్టపరుస్తాం
- ప్రస్తుతం 47 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉంది
- 12 వేలు దాటిన జనసేన సభ్యత్వాలు



**పెరవలి,మేజర్న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన పంట పొలాలు,గ్రామాలను సందర్శించి ముంపు నివారణకు శాశ్వత చర్యలు తీసుకుంటున్నామని ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఎర్ర కాలువ వరదలకు గోదావరికి వచ్చిన వరదల ప్రభావం వల్ల పంట పొలాలు ముంపునకుగురైన సంగతి తెలిసిన వెంటనే తక్షణం స్పందించి నేను నాతో పాటు జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు మంత్రుల బృందం బాదితులకుబాసటగానిలిచామని తక్షణసాయంగా నిత్యావసర వస్తువులు కూరగాయలు కిట్లు పంపిణీ చేసామని తాను మంత్రిగా కాకుండా మీ సేవకుడిగా పని చేస్తానని రాష్ట్ర పర్యాటకసినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. జూలై 31వ తేదీ బుధవారం పెరవలి గ్రామంలో ప్రైవేట్ శుభకార్యానికి గాను పసలపూడి భద్రయ్య ఇంటికి వచ్చిన మంత్రి దుర్గేష్ అక్కడ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉండటం ఉపముఖ్యమంత్రిగా సమర్థుడైన ప్రజా సేవకుడైన పవన్ కళ్యాణ్ ఉండటం మన రాష్ట్ర ప్రజల అదృష్టమని అన్నారు ఇటీవల ఎర్ర కాలువ ముంపు వల్ల గోదావరి వరదల వల్ల అధిక వర్షాల వల్ల ఇబ్బందులు పడ్డ ప్రజానీకానికి రైతు కూలీలకు బియ్యం కాయగూరలతో కూడిన కిట్లను అందించామని అన్నారు నష్టపోయిన రైతులు ప్రతి ఒక్కరికి ఇన్పుట్ సబ్సిడీని అందిస్తామని రైతుల అధైర్య పడవద్దని అన్నారు 4000 కుటుంబాలను గుర్తించామని త్వరలో వారికి నిత్యవసరసరుకులుకిట్లుఅందించడానికి ప్రయత్నిస్తున్నామని అన్నారు 9 నియోజకవర్గాల్లో 26 వేల ఎకరాలు ముప్పునకు గురైందని దీనికిశాశ్వత పరిష్కారం కనుగొనేందుకు మంత్రుల కమిటీతో పాటు ఉభయగోదావరి జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి ఆయన దృష్టికి ఇక్కడ సమస్యను తీసుకువచ్చి శాశ్వత నివారణచర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఇక్కడి పరిస్థితులపై వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు గారికి పూర్తిగా అవగాహన అవగాహన ఉందని ఎర్ర కాలవ రెగ్యులేటర్ నిర్మించిశాశ్వత ప్రాతిపదికన ముంపు నివారణ చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఇటీవలమంత్రుల కమిటీతో నీట మునిగిన ప్రాంతాలు అన్నిటిని పరిశీలించామని మంత్రుల కమిటీ కూడా ఇక్కడ జరిగిన నష్టం పై పూర్తిగా అవగాహన వచ్చిందని త్వరలో పంట నష్టపోయిన వారికి నష్టపరిహారం మంజూరు అవుతుందని అన్నారు. కానూరు గ్రామంలో పంట పొలాలను ముంపు బారి నుండి రక్షించడానికి నిడదవోలు నరసాపురం రహదారిని పాత కల్వర్టరు వద్ద రోడ్డును తవ్వి ముంపు నివారించాము అన్నారు. అక్కడ నూతన కల్వర్టు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా మేజర్ న్యూస్ ప్రతినిధి అక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు దీనిపై స్పందించిన మంత్రి దుర్గేష్ ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి అక్కడ ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నిడదవోలు నియోజకవర్గం లో జనసేన సభ్యత్వాలు ఇప్పటివరకు 12000 దాటాయని గతంలో 5000 సభ్యత్వాలు ఉండేవని ఇప్పుడు సభ్యత్వాల సంఖ్య 15000 దాటవచ్చు అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పెరవలి మండలంలో 47 లక్షలు మెట్రిక్ టన్నో ఎస్.కు అందుబాటులో ఉందని గోదావరి వరద తగ్గిన వెంటనే భారీ మొత్తంలో ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఆయనఅన్నారు. పర్యాటకశాఖలో ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం, హెరిటేజ్ టూరిజంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించామని మన రాష్ట్రానికి ఉన్న తీర ప్రాంతం ఎవరికీ లేదని అదే విధంగా గోదావరి నది పరివాహ పరివాహక ప్రాంతంలో టూరిజం అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. పెరవలి మండలంలో గోదావరి తీర ప్రాంతంలో గల కానూరు అగ్రహారం, ఉసులుమర్రు, తీపర్రు, కాకరపర్రు, ముక్కామల, ఉమ్మడి వారిపాలెం, ఖండవల్లి, మల్లేశ్వరం గ్రామాలలో పుష్కరాల రేవులను అభివృద్ధి చేసే ఆలోచన ఉందని త్వరలో వాటిని సందర్శించి తగు ప్రణాళిక రూపొందిస్తామని ఆయన అన్నారు. కడియం నర్సరీలు సందర్శన దేవాలయాల సందర్శన టూరిజం సర్కిల్ లోకి తీసుకువచ్చే విధంగా ప్రణాళిక ఉందని అన్నారు. అయితే ఈ ప్రణాళికలకు అన్నింటికీ వివిధ శాఖల కోఆర్డినేషన్ కావాలని రహదారికనెక్టివిటీ బాగున్నప్పుడే ఇవన్నీ ఆచరణ సాధ్యమవుతాయని ఆయన అన్నారు. ఎంతో ముందు చూపు ఉన్న తమ నాయకుడు జనసేన అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో అత్యంత అనుభవజ్ఞుడు నవ్యాంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ల సహకారంతో ఇవన్నీ సాధించే విధంగా ప్రయత్నిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు మాజీ శాసనసభ్యులు తెదేపా ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు నీటి సంఘం అధ్యక్షులు బూరుగుపల్లి శ్రీనివాస్ మండల జనసేన పార్టీ అధ్యక్షులు పిప్పర రవికుమార్ తెదేపా జనసేన నాయకులు పాల సత్యవీరా స్వామి, వల్లేపల్లి రాజా, నందిప శ్రీనివాస చక్రవర్తి, ప్రత్తిపాటి ప్రసాద్ కుమార్, మేడిచర్ల బుజ్జి, పెరవలి సర్పంచ్ గంగోలు సీతమ్మ జోసఫ్, పెరవలి ఎంపీటీసీ రాపాక ప్రమీల కుమారి కోటిపల్లి మురళీకృష్ణ పువ్వల సదాశివ గోపి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక సంక్షోభం ఏర్పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి

**– ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్**



**అల్లవరం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో ఆర్థిక సంక్షోభం ఏర్పడే పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. అమలు కాని హామీలను ఎన్నికల సమయంలో వాగ్దానం చేసి తీరా అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయడానికి భయమేస్తుంది అనటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ప్రజలకు ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలని అన్నారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో జూన్ మొదటి వారంలోనే విద్యార్థుల తల్లుల ఖాతాలో అమ్మఒడి పథకం పడేదని మరియు రైతు భరోసా, విద్యా దీవెన, విద్యా వసతి దీవెన, మత్స్యకార భరోసా వంటి పథకాలను ప్రతీ సంవత్సరం ప్రతి నెలలో పథకాల క్యాలెండర్ విడుదల చేసి క్రమం తప్పకుండా అమలుపరిచేవారని, కానీ చంద్రబాబు ఈ పథకాలను ఎత్తివేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.

2014–19 సంవత్సరంలో చంద్రబాబు దిగిపోయే సమయానికి ప్రభుత్వ ఖజానాలో కేవలం 100 కోట్లు నిల్వ ఉంచారని, కానీ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం దిగిపోయే సమయానికి ప్రభుత్వఖాతాలో 7,000 కోట్ల రూపాయలు నిలువ ఉండి, కేంద్రం నుండి 5600 కోట్లు నిధులు మంజూరైనవని తెలియజేశారు. దాదాపుగా 13 వేల కోట్ల రూపాయలు ఖజానాలో ఉండి కూడా ఇంతవరకు ఏ సంక్షేమ పథకము అమలు చేయలేదని, అమలు కాని హామీలని చంద్రబాబు నాయుడుకు తెలిసి కూడా ప్రజలను నమ్మించి మోసం చేశారని ప్రజలు మీ సూపర్ సిక్స్ పథకాలకు భ్రమ పడి ఓట్లు వేసి మిమ్మల్ని అత్యధిక సీట్లతో నెగ్గిస్తే మీరు అసెంబ్లీ సాక్షిగా ఈ సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడానికి భయమేస్తుందని చెప్పడం విడ్డూరంగా ఉందని, ఇది మీ మోసపూరిత వ్యక్తిత్వానికి నిదర్శనమని తెలియజేశారు.ఈ విద్యా సంవత్సరానికి తక్షణమే మీరిచ్చిన తల్లికి వందనం పథకం ప్రతి కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు.

# కోనసీమ ఏసీగా మాచిరాజు



కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి : దేవాదాయశాఖ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అసిస్టెంట్ కమిషనర్‌గా మాచిరాజు లక్ష్మీనారాయణ బుధవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం జిల్లా అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తున్న డి.నాగమల్లే శ్వరరావు బుధవారం పదవీ విరమణ చేశారు. దీంతో ఆయన స్థానంలో మురుమళ్ళ శ్రీ వీరేశ్వరస్వామి దేవస్థానం ఈవోగా పనిచేస్తున్న మాచిరాజును నియమించారు. ఈ నేపథ్యంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. కాకినాడ జిల్లా డిప్యూటీ కమిషనర్ మేడేపల్లి విజయరాజు, పశ్చిమగోదావరి రెడ్డి ఈ.వి.సుబ్బారావు, ఈవోలు టి.వి. సూర్యనారాయణ, చిట్టావజ్జల నాగ శ్రీనివాస సుబ్రహ్మణ్యం, సూపరిండెంట్ సతీష్ కుమార్, కోనసీమ జిల్లాలోని ఈఓ లు ఆయనను ఘనంగా అభినందించారు

## ఆశా వర్కర్లా లేక పంచాయతీ సిబ్బందా



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆశా వర్కర్లా లేక పంచాయతీ సిబ్బందా అని ప్రతినెల పెన్షన్ పంపిణీ కూడా ఆశా వర్కర్ చేయాలని రెవెన్యూ సిబ్బంది ఒత్తిడి తీసుకొస్తున్నారు, ఈ మేరకు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నర్ల ఈశ్వరి, చంద్రమల్ల పద్మ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశా వర్కర్స్ నేషనల్ హెల్త్ మిషన్ స్కీములో మాతా శిశు మరణాలు తగ్గించడం కోసం, గర్భిణీ స్త్రీలను నమోదులు, గర్భిణీ స్త్రీల విజిట్లు, హాస్పటల్ డెలివరీ పిల్లల ఇమ్యునైజేషన్ వంటి కార్యక్రమాలు చేయడం కోసమని కేంద్రం ప్రవేశపెట్టిన స్కీమ్‌లో వర్కర్లుగా పనిచేస్తున్నారు కానీ ఇవన్నీ పక్కన పెట్టి ఆశా వర్కర్లకు 10,000 వేతనంఇస్తున్నామని ప్రతి పనిని ఆశా వర్కర్‌తో చేయించడం దారుణంఅన్నారు.రెవెన్యూడిపార్ట్మెంట్ చేయించవలసిన పనిని కూడా ఆశా వర్కర్లతో పనిచేయించడం ఆశా వర్కర్ల మీద ఇతర డిపార్ట్మెంట్ అధికారులు పెత్తనం చేయడం తగదన్నారు. ఆశా వర్కర్లతో పెన్షన్ పంపిణీ చేయడమేంటని ప్రశ్నించారు. ఇప్పటికే ఆశా వర్కర్లకు లెప్రసీ సర్వే, మలేరియా సర్వే, టిబి సర్వే, ఎన్సీడీసీ సర్వే, ఆయా డిపార్ట్మెంట్లనుండి ఆశా వర్కర్లకు లెప్రసీస్ సంబంధించి పారితోషకాలు ఇవ్వాలి కానీ గత సంవత్సరం చేసిన సర్వేలకు కూడా పారితోషకాలు ఇవ్వని పరిస్థితి, స్కూల్ హెల్త్ ఆసుపత్రులలో ఓపి డ్యూటీలు, నైట్ డ్యూటీలు, వరదలు వస్తే డ్యూటీలు, వాటర్ ట్యాంకు క్లీనింగ్ లు, పంచాయితీ సిబ్బంది చేయవలసిన పని అంతా కూడా ఆశా వర్కర్లతో పని చేయించడం ఏంటని ప్రశ్నించారు.

ఆశా వర్కర్ అంటే ఏరియాలో ఉండి ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలు అందించాలి కానీ ఇటువంటి సంబంధం లేని పనులు చేయించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఆశ వర్కర్లకు ఒరిగిందేమీ లేదన్నారు ఆశావర్కర్లు చాలీచాలని జీతాలతో సతమతమవుతా ఉన్నారు, సంక్షేమ పథకాలు అమలు చేయకుండా కనీసం సర్వీస్‌లో ఉండి మరణించిన ఆశ కార్యకర్తకు ఎలాంటి పరిహారం లేదు,ఇప్పటికైనా ఆశా వర్కర్స్ యొక్క సమస్యలను పరిష్కరించే దిశగాప్రభుత్వ ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులైన డాక్టర్ నరసింహ నాయక్‌కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.

# బాధ్యతలు చేపట్టిన నూతన ఇన్‌ఛార్జి డైరెక్టర్లు







కాకినాడ, మేజర్న్యూస్ : జెఎన్‌టియుకె యూనివర్శిటీలో నూతనంగా నియమితులైన ఇన్‌ఛార్జి డైరెక్టర్‌లు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇన్‌ఛార్జి డైరెక్టర్, అకడమిక్ ప్లానింగ్ (డిఏపి)గా బాధ్యతలు చేపట్టిన ప్రొ.బి.బాలకృష్ణ, ఇన్‌ఛార్జి డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్ (డిఇ)గా బాధ్యతలు చేపట్టిన ప్రొ.జి.పద్మజారాణి, ఫారన్ యూనివర్శిటీస్ రిలేషన్స్ (ఎఫ్‌యుఆర్) ఇన్‌ఛార్జి డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రొ.ఏ.స్వర్ణకుమారి, ఐక్యూఏసి ఇన్‌ఛార్జి డైరెక్టర్ ప్రొ.ఎంహెచ్ఎం.కృష్ణప్రసాద్, ఫార్మశీ కోర్సుల ఇన్‌ఛార్జి స్పెషల్ ఆఫీసర్ ప్రొ.కె.పద్మప్రియలను ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ గారు, రెక్టార్ ప్రొ.కెవి.రమణ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు, ఐఎస్‌టి డైరెక్టర్ ప్రొ.ఏ.గోపాలకృష్ణ, యూనివర్శిటీ అధికారులు, విభాగాధిపతులు, టీచింగ్ & నాన్ టీచింగ్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ మాట్లాడుతూ ఇన్‌ఛార్జి డైరెక్టర్‌లుగా బాధ్యతలు స్వీకరించిన ప్రొ.బి.బాలకృష్ణ, ప్రొ.జి.పద్మజారాణి, ప్రొ.ఏ.స్వర్ణకుమారి, ప్రొ. ఎం.హెచ్.ఎం .కృష్ణప్రసాద్, ప్రొ. కె.పద్మప్రియలకు శుభాకాంక్షలు తెలియజేసి యూనివర్శిటీ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలన్నారు.తమకు కేటాయించిన విభాగాలపై అవగాహన ఏర్పర్చుకుని తక్షణం చేపట్టాల్సిన కార్యక్రమాలపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ.కెవి.రమణ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు, ఐఎస్‌టి డైరెక్టర్ ప్రొ.ఏ.గోపాలకృష్ణ, డైరెక్టర్‌లు, స్పెషల్ ఆఫీసర్‌లు, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, టీచింగ్ మరియ నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాడివేడిగా గొల్ల నగర పంచాయతీ సమావేశం

**– వీధి దీపాల నిర్వహణ, కుక్కల బెడదపై సభ్యుల ఆగ్రహం**




**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** నగర పంచాయతీ పరిధిలో వీధి దీపాల నిర్వహణ అధ్వానంగా ఉందని, కుక్కల బెడద అధికంగా ఉండడంతో ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారని పలువురు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గొల్లప్రోలు నగర పంచాయతీ సమావేశం చైర్ పర్సన్ గండ్రేటి మంగతాయారు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో టిడిపి కౌన్సిలర్ గుళ్ల సుబ్బారావు మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ఖర్చులకు సంబంధించి గత సమావేశంలో అభ్యంతరం వ్యక్తం చేసినా తిరిగి అదే అంశాన్ని యాదతదం గా అజెండాలో పొందుపరచడం పై ఆగ్రహం వ్యక్తం చేసారు.కౌన్సిల్ సమావేశంలో జరిగిన అంశములను మినిట్స్ బుక్ లో యధాతథంగా రికార్డు చేయడం లేదని ఆఫీసులో అధికారులు తమ అనుకూలంగా నమోదు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల నియమావళి ఖర్చులకు సంబంధించి తాను అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. దీంతో ఓటింగ్ నిర్వహించి మెజార్టీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయకపోవడంతో అజండా లోని మొదటి అంశం ఆమోదం పొందినట్లు కమిషనర్ తెలిపారు. దీంతో సుబ్బారావు ఖర్చుల వివరాలు తెలిపే వరకు ఆందోళన చేపడతానని సమావేశపు హాల్లో నేల పై బైఠాయించారు. కమీషనర్ రవికుమార్ స్పందిస్తూ ఖర్చుల వివరాలు తెలియపరిచి ఖర్చు కాగా మిగిలిన సొమ్మును ట్రెజరీలో జమ చేస్తామని తెలియపరిచారు దీంతో కౌన్సిలర్ ఆందోళన విరమించారు అనంతరం సుబ్బారావు మాట్లాడుతూ త్రాగునీటి సరఫరా మోటారు రిపేర్ల నిమిత్తం లక్షలాది రూపాయలు వ్యయం చేస్తున్నా కుళాయిల ద్వారా మురికి నీరు సరఫరా చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఏఈ ప్రభాకర్ వివరణ ఇస్తూ ఏలేరు కాలువ ద్వారా వస్తున్న నీరు బురదమయంగా ఉండడంతో తాటి పర్తి బోరు ద్వారా నీరు సరఫరా చేస్తున్నామని తెలిపారు. అనంతరం వైసీపీ కి చెందిన కౌన్సిలర్లు గొల్లపల్లి అచ్చమాంబ, మొగలి దొరబాబు, గంటా అప్పలస్వామి తదితరులు మాట్లాడుతూ వీధి దీపాలు వెలగ కపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గత సంవత్సర కాలంగా సమావేశంలో ప్రస్తావిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఏఇ ప్రభాకర్ వివరణ ఇస్తూ వీధి దీపాల నిర్వహణకు 4 లక్షల రూపాయలు ఖర్చవుతుందని అజెండాలో పొందుపరిచామని కౌన్సిల్ ఆమోదం పొందిన వెంటనే చర్యలు చేపడతామని తెలిపారు.

కాగా వీధి కుక్కల బెడద అధికంగా ఉండడంతో ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారని విద్యార్థులు పాఠశాలకు సైతం వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయని వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని 4వ వార్డు కౌన్సిలర్ బెందుకుర్తి సత్తిబాబు, 10వ వార్డు కౌన్సిలర్ మొగలి దొరబాబు డిమాండ్ చేశారు. దీనిపై కమిషనర్ స్పందిస్తూ నిబంధనల ప్రకారం వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా చైర్ పర్సన్ తరుపున ఆమె భర్త, కౌన్సిలర్ గండ్రేటి శ్రీరామచంద్రమూర్తి వివరణ ఇస్తుండడంపై టిడిపి కౌన్సిలర్ గుళ్ల సుబ్బారావు అభ్యంతరం వ్యక్తం చేశారు. అజెండాలోని అంశంలపై చైర్ పర్సన్, కమిషనర్లు మాత్రమే వివరణ ఇవ్వాలని, చైర్ పర్సన్ భర్త ఏ అధికారంతో వివరణ ఇస్తారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మేనేజర్ రామ్ ప్రసాద్, వైస్ చైర్ పర్సన్‌లు తెడ్లపు అలేఖ్యరాణి, గంధం నాగేశ్వరరావు పలువురు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి పాఠశాల నుండి ఇన్స్పైర్ నామినేషన్లు నమోదు చేయ్యాలి

**– జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రతి పాఠశాల నుంచి ఇన్స్పైర్ నామినేషన్లు నమోదు చేయ్యాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ అన్నారు. బుధవారం కాకినాడ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఇన్స్పైర్ నామినేషన్స్ సంబంధించిన గోడ పత్రికను జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్..ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల నుండి తప్పనిసరిగా నామినేషన్స్ పంపించాలని తెలిపారు. ఈ నామినేషన్ ప్రక్రియ జులై 1 నుండి ప్రారంభమైందని సెప్టెంబర్ 15న ముగుస్తుందని తెలియజేశారు.ఈ సంవత్సరం 2024 కి సంబంధించి కొత్త జిల్లాల ప్రాతిపదికన నామినేషన్స్ స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఉన్నత పాఠశాల నుంచి 5 నామినేషన్ల చొప్పున ప్రాథమిక ఉన్నత పాఠశాల నుంచి ఆరవ తరగతి వరకు గరిష్ట పై తరగతి వరకు ఎన్ని తరగతులు ఉంటే అన్ని నామినేషన్స్ సమర్పించాలని తెలియజేశారు. జిల్లా సైన్స్ అధికారి ఎమ్.శ్రీనివాస్ వినిల్ మాట్లడుతు ఇన్స్పైర్ మనక్ యాప్ ద్వారా నామినేషన్స్ చాలా సులభంగా సమర్పించవచ్చుని పిలుపునిచ్చారు.

మన జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో నామినేషన్ నమోదు చేయాలని తెలిపారు. నామినేషన్ సమర్పించదలచిన వారు ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరణ కనీసం వంద పదాలు కలిగి ఉండాలని, విద్యార్థి ఫోటో ప్రాజెక్ట్ ఫ్లోచార్ట్ వీలైతే వీడియో ఉండాలి. సరైన ఫోన్ నెంబర్ ఇమెయిల్ ఐడి కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థి యొక్క బ్యాంకు ఖాతాకు ఆధార్ లింక్ చేయబడిందో లేదో నిర్ధారించుకోవాలని తెలిపారు. వీలైనంతవరకు వ్యక్తిగత బ్యాంకు ఖాతా ఉండేలా చూసుకోవాలి అన్ని వివరాలను జాగ్రత్తగా అప్లోడ్ చేయాలి లేనిచో బ్యాంకు ఖాతాలో డబ్బు జమ అవ్వదని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ అదనపు సంచాలకులు నాగేశ్వరరావు, జిల్లా జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, కోనసీమ జిల్లా సైన్స్ అధికారి జి.వి.ఎస్.సుబ్రహ్మణ్యం, భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు చింత నారాయణమూర్తి, యు.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దుర్గేష్‌ను కలిసిన కాపు నాయకులు



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన కాపునాడు కార్యవర్గ సభ్యులు, కూటమి ప్రభుత్వం కాపులకు ఇచ్చిన హామీలను పరిష్కరించి ముందుకు తీసుకు వెళ్లే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పత్తి దత్తుడు, కాపునాడు వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బిరెడ్డి సురేష్, వల్లభ రెడ్డి వాసు, గారపాటి బాలాజీ, అబ్బిరెడ్డి మూర్తి, గుర్రాల రమేష్, దిలీప్ వింటి, కాశీ మండపాక తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యేలు

- నియోజకవర్గాల అభివృద్ధిపై చర్చ




**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కాకినాడ సిటీ, రూరల్ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వర రావు (కొండ బాబు),పంతం నానాజీ బుధవారం నగరపాలక సంస్థ కమిషనర్ భావనను మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవలే కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆమెకు నగరపాలక సంస్థ కార్యాలయంలో పుష్పగుచ్ఛంఅందజేసిఅభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురు ఎమ్మె ల్యేలూ తమ నియోజకవర్గం పరిధిలోనిపలుఅభివృద్ధిఅంశాలు ,సమస్యలపై కమిషనర్‌తో చర్చించారు. వీరి వెంట ఆయా నియోజకవర్గాల నాయకులు ఉన్నారు.

# నేడే సాయిబాబా ఆలయం వద్ద అన్న సమారాధన



గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన గొల్లప్రోలు పట్టణ పరిధి మెయిన్ రోడ్ షిరిడి సాయిబాబా ఆలయం వద్ద గురు పౌర్ణమి సందర్భంగా గురువారం ఉదయం 10 గంటల నుండి గొల్లప్రోలు మెయిన్ రోడ్ షిరిడి సాయిబాబా ఆలయం కమిటీ చైర్మన్ కీర్తి వెంకటరమణ, సెక్రెటరీ వీరబాబు, ట్రెజరీ అక్కిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించేందుకు పెద్ద ఎత్తున సన్నాహాలు సాగిస్తున్నారు. బుధవారం ఉదయం నుండి షిరిడి సాయిబాబా మందిరం వద్ద స్థానికులు, వ్యాపారులు, భక్తులు స్వామివారికి విరాళాలు సమర్పించుకున్నారు. రేపు ఉదయం 10 గంటల నుండి జరిగే అన్న సమారాధన కార్యక్రమానికి యావద్ మంది భక్తులు సాయినాధుని అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని తరించాలని ఆలయ కమిటీ సభ్యులు భక్తులను కోరుచున్నారు.

# స్మార్ట్ సిటీ ప్రజలను వెంటాడుతున్న సమస్యలు

- సమస్యల చిట్టాను కమిషనర్ ముందు ఉంచిన బిజెపి



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం కాకినాడ నగరాన్ని 2016లో స్మార్ట్ సిటీగా ప్రకటించి నగర సమగ్ర అభివృద్ధికి, ప్రజల జీవన స్థితిగతులమెరుగుదలకు కొట్లాది రూపాయలు కేటాయించినప్పటికీ ప్రధాన సమస్యలు కాకినాడ స్మార్ట్ సిటీ ప్రజలను ఇప్పటికీ వేధిస్తూనే ఉన్నాయని బిజెపి ఆరోపించింది. సానిటరీ పనిముట్లు కొనేందుకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులు వాడాల్సిన దుస్థితిలో నేడు మున్సిపాలిటీ ఉంది అంటే మున్సిపల్ కార్పొరేషన్ దివాలా తీసినట్టుగానే ప్రజలు భావిస్తున్నారని బిజెపి తీవ్రంగా ఆరోపించింది.2019-2024 మధ్య కాలంలో కాకినాడ మున్సిపాలిటీ మరియు స్మార్ట్ సిటీ నిధులు తీవ్రంగా దుర్వినియోగం అయ్యాయని బిజెపి తీవ్రంగా ధ్వజమెత్తింది. బుధవారం ఉదయం 11 గంటలకు బిజెపి కాకినాడ నగర్ కన్వీనర్ గట్టి సత్యనారాయణ నేతృత్వంలో దువ్వూరి సుబ్రహ్మణ్యం, గరిమెళ్ళ శర్మ, గోడి సత్యవతి, బొక్క వెంకటరమణ తదితరులతో కూడిన ప్రతినిధి బృందం కాకినాడ మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించింది. గతఐదుసంవత్సరాలకాలంలోఅధికార యంత్రాంగం లో, రాజకీయ నాయకత్వంలో పెరిగిన అవినీతి, కొరవడిన ముందుచూపు ఈ పరిస్థితులుకు కారణమని బిజెపి ఈ వినతి పత్రంలో పేర్కొంది.కాకినాడ నగరంలో సుమారు 100 కోట్ల రూపాయలు స్మార్ట్ సిటీ నిధులు ఖర్చు చేసి కమాండ్ కంట్రోల్ సిస్టమును ఏర్పాటు చేయడం జరిగిందని, సుమారు 350 సీసీ కెమెరాలు, గ్లోబల్ పొజిషన్ సిస్టం, పబ్లిక్ అనౌన్స్మెంట్ సిస్టం పనిచేసేందుకు కీలకమైన ఈ కమాండ్ కంట్రోల్ సిస్టం గత మూడు సంవత్సరాలుగా పనిచేయటం లేదని బిజెపి కమిషనర్ దృష్టికి తీసుకువచ్చింది .పోలీసులకు నేర పరిశోధన, నేర నియంత్రణలో కీలకమైన సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో నగరంలో చైన్ స్నాచింగ్ వంటి నేరాలు తీవ్రంగా పెరిగినప్పటికీ నేరస్తులను గుర్తించి శిక్షించడంలో పోలీసు యంత్రాంగం ఘోరంగా వైఫల్యం చెందు తోందని బిజెపి తీవ్రంగా ఆరోపించింది. దురదృష్టవశాత్తు పోలీసుల ఆధీనంలో ఉన్న సీసీ కెమెరాలు కూడా నగరంలో పనిచేయడం లేదని బిజెపి పేర్కొంది. కాకినాడలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, నగరంలోని శివారు ప్రాంతాల్లోనే కాకుండా నగర నడిబొడ్డున కూడా మంచినీటి ఎద్దడి కనిపిస్తుందని, వేసవిలోన కాకుండా అన్ని కాలాల్లోనూ ఈ త్రాగునీటి ఎద్దడి నగరంలో గమనించవచ్చని బిజెపి కమిషనర్ దృష్టికి తీసుకువచ్చింది. దశాబ్దాల క్రితం నిర్మాణంచేసినఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులను నిరుపయోగంగా ఉంచివేశారని అందుకు గాంధీనగర్ బాలభవన్ లో ఉన్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ ఒక ఉదాహరణని, స్థానిక ప్రతాప నగర్ లో సుమారు నాలుగు దశాబ్దాల క్రితం నిర్మాణం చేసిన ప్రతాప్ నగర్‌లోని ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ కూడా లీకులతో సతమతమవుతుందని బిజెపి కమిషనర్ దృష్టికి తీసుకువచ్చింది.

నగరంలో పారిశుద్ధ్యం అంతంతమాత్రంగా ఉందని, ప్రస్తుతం డివిజన్‌కు 15 మంది ఉన్న ఔట్సోర్సింగ్ సానిటరీ సిబ్బంది సరిపోవటం లేదని బిజెపి అభిప్రాయపడింది. నగరంలో 15 మంది ఉండవలసిన శానిటరీ ఇన్స్పెక్టర్ల సంఖ్య ప్రస్తుతం 8కి పడిపోయిందని, త్వరలో మరో ఇద్దరు రిటైర్ కానుండటంతో ఈ సంఖ్య 6 చేరుకోనున్నదని, దీనితో భవిష్యత్తులో పారిశుద్ధ్యం మరింత దుర్భరంగా మారనున్నదని బిజెపి ఆందోళన వ్యక్తం చేసింది.అదేవిధంగా చెత్త రవాణా కు ప్రస్తుతం నగరంలో 15 ట్రాక్టర్లు తిరుగుతుండగాఈ సంఖ్య అవసరాలను తీర్చలేక పోతుందని బిజెపి కమిషనర్ కు తెలియజేసింది. గ్రామ సచివాలయ సెక్రటరీల సేవలను కూడా నగర కార్పొరేషన్ సక్రమంగా వినియోగించుకోలేక పోతుందని బిజెపి అభిప్రాయపడింది. నగరంలో 2014- 2019 మధ్య టిడికో పథకం కింద 2056 ఇళ్లను నిర్మించగా అందులో 2019-20 24 మధ్య కేవలం 1000 ఇళ్లను మాత్రమే లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని, మిగిలినవి ఇప్పటికీ పంపిణీ చేయాల్సి ఉందని బిజెపి కమిషనర్ దృష్టికి తీసుకువచ్చింది .స్థానిక పరలోపేటలో టీడ్కో ఇల్లు నిర్మాణం చేసిన ప్రాంతంలో ఇప్పటికీ రోడ్లు, వీధిలైట్లు, మంచినీటి సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలు లేవని బిజెపి కమిషనర్ కు విన్నవించింది. తక్షణం నగరంలో సంవత్సరాలుగా పాతుకుపోయిన ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలని బిజెపి ఆ వినతి పత్రంలో కమిషనర్ను కోరింది.ఈ బృందంలో చెక్క రమేష్, పానకాల రామకృష్ణ, గోడి వెంకట్, సంఘాని సత్యం, బర్రె శ్రీను, కందాల రవి తదితరులు ఉన్నారు.

## ఓహెచ్‌ఎస్ఆర్ ట్యాంకర్‌ను పరిశీలించిన డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవన్



చింతూరు, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని కుమ్మూరు గ్రామపంచాయతీ లోని కురసం గుంపు నందుగల ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంక్ ను బుధవారం రంపచోడవరం డివిజనల్ పంచాయతీ అధికారి ఎల్.ఎన్.వి.రాఘవన్ పరిశీలించారు. బ్యాంకులోకి దిగి క్లోరినేషన్ మరియు, క్లీనింగ్ పరిశీలించగా క్లోరినేషన్ మరియు క్లీనింగ్ అసంపూర్తిగా ఉండటంతో పంచాయతీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శులకు మరియు సిబ్బందికి ట్యాంకులను పరిశీలించి క్లోరినేషన్ మరియు ట్యాంక్ క్లీనింగ్ తప్పనిసరిగా చేయాలని కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మూరు గ్రామపంచాయతీ కార్యదర్శి ఎన్.రఘుబాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న కాలనీ రోడ్లపై వరి నాట్లు నాటి నిరసన తెలిపిన ఎఐఎఫ్‌టియు నాయకులు




**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** దారిద్ర రేఖ దిగువన ఉన్న పేద ప్రజలకు ఇచ్చిన ఇళ్లస్థలాల్లో రోడ్లు చిందర వందరగా తయారవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు పేర్కొన్నారు. బుధవారం అఖిల భారత కార్మిక సంఘాల సమైక్య ఎఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన ప్రదర్శనకు దిగారు. రోడ్లపై వరి నాట్లు నాటి నిరసన ప్రదర్శనకు దిగారు. ఈ సందర్భంగా ఎఐఎఫ్‌టియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అంజి బాబు మాట్లాడుతూ జగనన్న కాలనీ పేరుతో ఇళ్ల స్థలాలు ఇచ్చి కనీస అవసరాలు మరిచారని రోడ్లన్నీ అస్తవ్యస్తంగా తయారయ్యాయి అని ప్రభుత్వాన్ని విమర్శించారు. కోట్లాది రూపాయలు అవినీతి జరిగిందని విమర్శిస్తున్న నాయకులు గాని రోడ్లు వేయించి అవినీతికి పాల్పడ్డ నాయకులు గాని జగనన్న కాలనీవాసుల పట్ల ఏమాత్రం సదాభిప్రాయం లేదని ఆయన దుమ్మెత్తి పోశారు. వరి మడులు తలపిస్తున్న వీధి రోడ్లపై వరి నాట్లు నాటి పంటలు పండించే స్థాయికి దిగజార్చారని ఎద్దేవా చేశారు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ప్రజలు పలు ఇబ్బందులు పడుతుంటే ఏ నాయకుడు పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ తక్షణమే స్పందించి జగనన్న కాలనీ వీధి రోడ్లు వేయించాలని అంజిబాబు కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐఎఫ్‌టియు జిల్లా నాయకులు డి.నారాయణమూర్తి, నియోజకవర్గ నాయకులు గుడాల చార్లీస్, కేశవరపు వీరన్న, గొర్ల శివ, బొడ్డు వెంకటరమణ, గడ్డం అప్పలరాజు, ఇ.నాగమణి, శివ, పార్వతి, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## నిడదవోలు పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ నంగాలమ్మ తల్లికి సారె కావిడను అందించిన మంత్రి

- రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని శ్రీ నంగాలమ్మ దేవతను వేడుకోవడం జరిగింది
- రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్



నిడదవోలు, మేజర్ న్యూస్ : నిడదవోలు గ్రామ దేవత నంగాలమ్మ తల్లి ఆశీస్సులు నిడదవోలు నియోజకవర్గ ప్రజలకు మరియు రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని శ్రీ అమ్మ వారిని వేడుకోవడం జరిగిందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కందులదుర్గేష్ తెలిపారు. బుధవారం రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక ఆటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్థానిక ప్రజాప్రతినిధులు, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి నిడదవోలు పట్టణంలో కొలువై ఉన్న నంగాలమ్మ తల్లిని దర్శించుకొని సారే కావిడిని అందించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని నంగాలమ్మ తల్లిని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు మంత్రికి స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందించారు. తొలుత మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలు పట్టణం నందు శ్రీ కోటసత్తెమ్మ తల్లి గుడి వద్ద నుండి నంగాలమ్మ తల్లి గుడి వరకు సారె కావిడను అందించే కార్యక్రమంలో కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పిఈటీ ఉద్యోగానికి దరఖాస్తుల ఆహ్వానం

కాకినాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆద్వర్యంలో కాకినాడ, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి జిల్లాలలో నడుపబడుచున్న డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల విద్యాలయాల సంస్థ నందు 2024-25 విద్యా సంవత్సరమునకు గాను డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకులం (బాలికలు) ఖాళీగా ఉన్న పోస్టులు ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ (పిఈటి) -05 (మహిళా అభ్యర్థి మాత్రమే) గెస్ట్ ఫాకల్టీ ప్రాతిపదికన భర్తీ చేయబడును. గతంలో గురుకులంలో పనిచేసిన వారికి సంవత్సరానికి ఒక (1) మార్క్ గరిష్టంగా ఐదు (5) మార్కులుగా పరిగణించబడును.

కావున ఆశక్తి గల మహిళా అభ్యర్థుల నుండి వారి బయోడేటాతో పాటుగా సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆఫీస్, కలెక్టరేట్ కాంపౌండ్, వికాస ఆఫీసు పైన, కాకినాడ నందు ది:03.08.2024లోగా సమర్పించవలెను మరియు విద్యార్హతలు పిఈటీ పోస్ట్‌కి డిగ్రీతో పాటు ఎంపిఈడీ/బిపిఈడీ కలిగివుండాలి అని జిల్లా సమన్వయాధికారి జి.వెంకటరావు ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విధ్యాలయముల సంస్థ కాకినాడ /డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ /తూర్పుగోదావరి జిల్లాలు, తెలియజేశారు.

## చంద్రబాబును విమర్శించే స్థాయి కుడిపూడికి లేదు

- క్షమాపణ చెప్పేవరకూ ఊరుకునేది లేదు
- ఒక ఎమ్మెల్సీగా వరద బాధితులను పరామర్శించడానికి కూడా నీకు ఖాళీ లేదా?
- మీ ప్రభుత్వ హయాంలో రైల్వే లైన్‌కి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలి
- మీ వైసీపీ మూకలు బిసి యువకుడిని చంపేసినా కనీసం స్పందించలేని నాయకుడు నువ్వు
- చంద్రబాబుపై వైసీపి ఎమ్మెల్సీ కుడిపూడి చేసిన వ్యాఖ్యలను ఖండించిన టిడిపి కో-కన్వీనర్ డీవి



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** చంద్రబాబు నాయుడు ని విమర్శించే స్థాయి మీది, కాదని మీరు చేసిన వ్యాఖ్యల పట్ల భేషరుతుగా మీరు క్షమాపణ చెప్పే వరకూ ఊరుకొనేది లేదని టిడిపి కో-కన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణ (డీవి) హెచ్చరించారు. పుల్లేటికుర్రు ఆయన స్వగృహంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కులం బ్రాండ్ తో ఎమ్మెల్సీ అయిన నీవు.. నీ వల్ల శెట్టిబలిజ సామాజికవర్గానికి, ఇతర వర్గాలకి ఒరిగిందేమీ లేదని ఒక ఎమ్మెల్సీ గా వరద బాధితులను పరామర్శించడానికి కూడా నీకు ఖాళీ లేదా అని ప్రశ్నించారు. గతంలో కోనసీమ రైల్వే సాధన సమితి అని పెట్టి.. మీ ప్రభుత్వ హయాంలో రైల్వే లైన్ కి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలని డిమాండ్ చేసారు. ఎమ్మెల్సీ గా ఎన్ని గ్రాంట్‌లు తెచ్చి కోనసీమలో ఎక్కడ అభివృద్ధి చేశారో చూపించాలన్నారు. బీసి యువకుడిని చంపేసినా మీ వైసీపీ మూకలపై కనీసం స్పందచలేని నాయకుడువా అని ప్రశ్నించారు. చౌకబారుగా మాట్లాడకండి సూర్యనారాయణ గారు.. మిమ్మల్ని ప్రజలు అసహ్యించుకొంటున్నారు.. మీ ప్రభుత్వానికి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా బుద్ది చెప్పారు..అది గుర్తెరిగి మసలుకోవాలని హితవు పలికారు.

## నేడు ఎస్ఎంసీ ఎన్నికలకు నోటిఫికేషన్

**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** పాఠశాల యాజమాన్య కమిటీల (ఎస్ఎంసీ) ఎన్నికలకు ఆగస్టు1న నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఎంఈఓ-1, 2లు కాండ్రేగుల వెంకటేశ్వరరావు. మోకా ప్రకాష్ లు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర సమగ్ర శిక్ష,ఎస్పీడీ బి.శ్రీనివాసరావు ఉత్తర్వులు జరీచేశారని ప్రకటన విడుదల చేశారు. నోటిఫికేషన్‌తోపాటు ఓటర్ల జాబితాను ప్రకటిస్తామన్నారు. 5న అభ్యంతరాలు స్వీకరించి తుదిజాబితాను ప్రకటిస్తామని, 8వ తేదీన ఎన్నికలను నిర్వహిస్తారన్నారు. మరింతసమాచారం కోసం పాఠశాలల ప్రధానోపాధ్యాయలను సంప్రదించాలన్నారు.

## కాకినాడ జీజీహెచ్ న్యూరాలజీ విభాగంలో "సూపర్ రిఫ్రాక్టరీ ఎపిలెప్సీ"అరుదైన వైద్యం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** అంతర్వేది బుట్టాయిగూడెంకు చెందిన ఒక రోగి జ్వరం బారినపడి ఫిట్స్ రావడంతో రాజమండ్రి కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స అందివగాఅక్కడ ఫిట్స్ తగ్గకపోవడంతో వెంటిలేటర్ అమర్చి లక్షలు వరకు ఖర్చు పెట్టి వైద్యం అందించిన ఫలితం లేకపోవడంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డా. లావణ్య కుమారి పర్యవేక్షణలో, న్యూరాలజీ విభాగంలో చేర్చి న్యూరాలజీ అసోసియేట్, ఇంచార్జ్ హెచ్ఓడీ డా. ఎస్.ఎమ్. షరీఫ్, డా.రవి తేజ బృందం సిబ్బంది జబ్బు నిర్ధారించి పోస్ట్ వైరల్ సూపర్ రిఫ్రాక్టరీ స్టేటస్ ఎపిలెప్టికస్‌గా గుర్తించి ఖరీదైన ఐవి ఐజి వైద్యం కావడంతో ప్రభుత్వ ఆరోగ్య శ్రీ సహకారంతో వైద్యం అందించడం జరిగింది. రోగి ఒక వారంలో వెంటిలేటర్ నుండి చక్కగా కోలుకొని డిశ్చార్జ్ అయ్యిందని జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. లావణ్య కుమారి తెలియజేశారు. రోగి తల్లిదండ్రులు సూపరింటెండెంట్ న్యూరాలజీ విభాగం వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహనా సదస్సు




కాకినాడ, మేజర్ న్యూస్ : ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అవగాహనా సదస్సు ది 31/07/2024 న జిల్లా పరిశ్రమల కేంద్రం, కాకినాడ వారు మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ, రాజమహేంద్రవరం వారు సంయుక్తముగా జిల్లా పరిశ్రమల కేంద్రం, కాకినాడ కార్యాలయమునందు నిర్వహించబడినది. ఈ కార్యక్రమమునందు నూతనముగా పరిశ్రమలు స్థాపించబోవు పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వము వారు పరిశ్రమస్థాననకు సంబంధించి వివిధ రకాల అనుమతులు సింగల్ విండో పథకము ద్వారా 21 రోజులలో వివిధ రకాల అనుమతులు పొందవచ్చునని మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారి ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ 2023-27 ద్వారా ప్రభుత్వము వారు కల్పి%శీ%చు రాయితీలు, ప్రధాన మంత్రి ఉపాధి కల్పనా పథకము (%ూవీజు+ూ%) ద్వారా లభించు రాయితీలు, క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ద్వారా కనీసం 10 మంది పారిశ్రామిక వేత్తలు వారి రంగానికి సంబంధించి రూ.5 కోట్ల నుండి రూ.30 కోట్ల వరకు కామన్ ఫెసిలిటీ సెంటరును 5 నుండి 10 శాతము వాటాతో స్థాపించవచ్చునని తెలియ చేసినారు మరియు ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకము ద్వారా 18 రకాల చేతివృత్తుల వారు రూ.15 వేల టూల్ కిట్ సౌకర్యము మరియు 3 లక్షల రూపాయలవరకు ఋణ సౌకర్యమును బ్యాంకుల ద్వారా 5 శాతం వడ్డీ సదుపాయమును సద్వినియోగము చేసుకొనవలసినదిగాను కె. కృష్ణార్జునరావు, పరిశ్రమల సహాయ సంచాలకులు కోరియున్నారు. శ్రీ కోటేశ్వరరావు, బ్రాంచి మేనేజర్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ, రాజమహేంద్రవరం వారు వారి కార్యాలయముద్వారా ఇచ్చు వివిధ ఋణ సౌకర్యముల గురించి వివరించి ఔత్సాహిక పారిశ్రామికవేత్తల అనుమానాలను నివృత్తి చేయుచూ వారు కల్పించు వివిధ ఋణ పథకములను వినియోగించుకొనవలసినదిగా కోరియున్నారు. ఈ కార్యక్రమమునకు జిల్లాలోని వివిధ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు. ప్రింటింగ్ క్లస్టర్, ఆటోనగర్ క్లస్టర్ సభ్యులు మరియు విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం, కాకినాడ సభ్యులు, ఇండస్ట్రియల్ ప్రమోషన్ అధికారులు రమణారావు, బాల సుబ్రహ్మణ్యం దొర మరియు వీరభద్రరావు పాల్గొనినారు.

# పారిశుద్ధ్య పనుల తనిఖీ చేసిన కమిషనర్






కాకినాడ,మేజర్‌న్యూస్ : కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన బుధవారం టిడ్కో గృహ సముదాయంలోని పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. 3, 4 సర్కిల్స్ పరిధిలోని డైరీ ఫారం సెంటర్, అయోధ్య నగర్ ప్రాంతాలలోని మస్టర్ కేంద్రాలను కూడా కమిషనర్ సందర్శించారు. అక్కడి పారిశుధ్య కార్మికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన పారిశుధ్య నిర్వహణ ద్వారా ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలంటే ప్రజల భాగస్వామ్యంతో సమిష్టిగా పని చేయాలని సూచించారు. కార్మికులకు ఎటువంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని కమిషనర్ హామీ ఇచ్చారు. ప్రజలు కూడా సహకరించి తడి-పొడి చెత్తను వేరువేరుగా ఇళ్ల వద్దకు వచ్చే పారిశుధ్య కార్మికులకు మాత్రమే అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా మస్తరు కేంద్రాల వద్ద రిజిస్టర్లను తనిఖీ చేసి సిబ్బంది హాజరవుతున్న సమయాన్ని ఆరా తీశారు. అలాగే వివిధ దశల్లో ఉన్న అన్న క్యాంటీన్ల అభివృద్ధి పనుల ప్రగతిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఎం హెచ్ ఓ డాక్టర్ పృధ్వీచరణ్, ఈఈ మాధవి, ఏఈలు వై.నాగేశ్వరరావు, రమేష్ బాబు, శానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో నేర సమీక్ష సమావేశం




కాకినాడ,మేజర్‌న్యూస్ : కాకినాడ, పెద్దాపురం సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐలతో నేర సమీక్ష సమావేశంను జిల్లా పోలీస్ కార్యాలయంలో గల సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించినారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మహిళలు, పోస్కో చట్టం, గంజాయి అక్రమ రవాణా కేసులపై ప్రత్యేక శ్రద్ధను వహించి, ముద్దాయిలను త్వరితగతిన అరెస్ట్ చేసి దర్యాప్తును సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. మైనర్ ఆడపిల్లలు, మహిళల విషయాలలో చాలా జాగ్రత్త వహిస్తూ, వారి సమస్యలపై సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. రౌడీ షీటర్ ల యొక్క కదలిక లపై గట్టి నిఘా ఉంచాలని సూచించారు. ప్రతి సోమవారం నిర్వహించే పబ్లిక్ గ్రీవెన్స్ ద్వారా జిల్లా కేంద్రానికి రాబడిన ఫిర్యాదులపై వెంటనే విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో దుకాణ సముదాయాలు, దేవాలయాలు, అపార్ట్మెంట్లు సముదాయాల సీసీటీవీ లను ప్రతి ఒక్క పోలీసు అధికారి పర్యవేక్షించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే బాదితుల పట్ల అధికారులు మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, ఎవరైనా అధికారులు అవినీతికి పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినారు. ఈ నేర సమీక్ష సమావేశంనందు జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ ఎం.జె.వి.భాస్కరరావు, ఎస్ఈబీ అదనపు ఎస్పి శ్రీలక్ష్మి, డిఎస్పిలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# అంగన్వాడీల విరోచిత పోరాటం బుక్ ఆవిష్కరణ



రంపచోడవరం, మేజర్‌న్యూస్ : గత ప్రభుత్వ హయాంలో వేతనాల పెంపు, గ్రాడ్యుటి ఇతర డిమాండ్స్ సాధన కోసం అంగన్వాడీ కార్మికులు 42 రోజులపాటు వీరోచిత పోరాటం నిర్వహించారని, అంగన్వాడి చరిత్రలో నిలిచిపోయే ఈ పోరాటానికి సంబంధించిన బుక్‌ను అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రంపచోడవరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి పల్లపు వెంకట్, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి నిర్మల మాట్లాడుతూ ఐసిడిఎస్ ప్రారంభమైనప్పటి నుండి డిమాండ్ల సాధకు కోసం అనేక పోరాటాలు నిర్వహించామని, కానీ గత డిసెంబర్లో జరిగిన 42 రోజుల పోరాటం అంగన్వాడి చరిత్రలో నిలిచిపోతుందన్నారు.11డిమాండ్ల సాధన కోసం జరిగిన పోరాటంలో అనేక డిమాండ్లు సాధించుకోవడం జరిగిందని, మరికొన్ని డిమాండ్లపై మినిట్స్ రూపంలో హామీలు తీసుకోవడం జరిగిందన్నారు. పోరాటం సందర్భంగా గత ప్రభుత్వం విధించిన నిర్బంధంతో ఆప్రభుత్వాన్ని గద్దెదించడానికి కార్మికులకు ఆయుధంగా మారిందన్నారు. కార్మికులు, ఉద్యోగులు పోరాటాల సందర్భంగా నిర్బంధం విధించిన ఏ ప్రభుత్వం అయినా అధికారం కోల్పోయి ఇంటికి వెళ్లడం తప్పదని హితవు పలికారు. గత ప్రభుత్వం మినిట్స్ రూపంలో ఇచ్చిన హామీలను నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం అమలుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటి ముద్రించిన 42 రోజుల సమ్మె బుక్స్‌ను ఆవిష్కరణ చేసారు. భవిష్యత్ పోరాటాలకు 42 రోజుల సమ్మె ఒక దిక్సూచిగా ఉపయోగపడుతుందని కార్మికులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు రామలక్ష్మి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శాకాంబరి అలంకరణలో శ్రీ రావులమ్మ అమ్మవారు



**అంబాజీపేట,మేజర్‌న్యూస్ :** గంగలకుర్రు అగ్రహారం గ్రామ దేవత శ్రీ రావులమ్మ అమ్మవారిని ఆషాడ మాసం సందర్భంగా శాకాంబరికా బుధవారం ప్రత్యేకంగా అలంకరించారు. వేకుజామున అమ్మవారికి వివిధ రకాల ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు.అనంతరం మహిళలు108 నది జలాల కలశాలతోబ ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి తీసుకొచ్చి జలాభిషేకం చేశారు. అలాగే గ్రామస్తులు సమకూర్చిన వివిధ రకాల స్వీట్లు పండ్లు అమ్మవారికి ఆషాడం సారె అందించారు. వేద పండితులు మండ లక్ష్మీ నరసింహమూర్తి ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు సాధించిన రామచంద్రపురం కళాకారులు



రామచంద్రపురం,మేజర్‌న్యూస్ : భావయామి ఇన్స్టిట్యూషన్స్ ఆఫ్ ఆర్ట్స్ కూచిపూడి డ్యాన్స్ అకాడమీ గురు చక్రవర్తుల పవన్‌కుమార్, పురాణం సృజనరవిచంద్రికశిష్య బృందం (సామర్లకోట, పెద్దాపురం, రాజమహేంద్రవరం, రామచంద్రపురం) ఇటీవల తిరుపతి మహతి ఆడిటోరియంలో అభినయ ఆర్ట్స్ తిరుపతి వారు అత్యంత ప్రతిష్టాత్మకంగా 8 రోజుల పాటు నిర్వహించిన నృత్య మరియు నాటక పోటీల నందు పాల్గొని బెస్ట్ పెర్ఫార్మెన్స్ బహుమతులను అందుకున్నారు.జూనియర్స్ సోలో విభాగమునందు–డి.అఖిల, సీనియర్స్ సోలో విభాగమునందు–ఎన్.కావ్య శ్రీ, జూనియర్స్ గ్రూప్ విభగామునందు –యు.మహిత, యు.అన్విత, బి.గ్రీష్మ, జి.అధర్షిణి, ఎ.భవ్య ఈశ్వరీ, కె.సాత్విక, ఎన్.రోహిత; సీనియర్స్ గ్రూప్ విభాగమునందు – నందూరి లక్ష్మీ మోక్ష, టి.శ్రీజ, డి.తులసి, డి.ఆశ్రిత, డి.దివ్య లను పలువురు అభినందించారు.

# త్రాగునీటికి అత్యంత నగర ప్రజలకు శుద్ధి చేసిన త్రాగునీటిని ఇంటింటికి చేస్తున్నాం

- ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా ఎన్డీఏ కూటమీ ప్రభుత్వం పనిచేస్తుంది
- ఆగస్టు 1వ తేదీ ఉదయం ఐదు గంటల నుంచే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు ఇంటి వద్దనే నూరు శాతం అందిస్తాం
- పుష్కరాలరేవు వద్ద ఉన్న హెడ్ వాటర్ వర్క్సను పరిశీలించిన సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** నగర ప్రజలకు శుద్ధి చేసిన త్రాగునీటిని ఇంటింటికినగరపాలకసరఫరాచేస్తున్నామనిసిటీ శాసన సభ్యులు ఆదిరెడ్డివాసుపేర్కొన్నారు .బుధవారం నగరంలోని పుష్కరాల రేవు వద్ద ఉన్న హెడ్ వాటర్ వర్క్సను శాసనసభ్యులు నగరపాలక సంస్థ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర ప్రజలకు త్రాగునీటి సరఫరా విషయంలో ఎటువంటి సమస్యలు ఉత్పన్నమైన వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పుష్కరాలరేవు వద్ద ఉన్న హెడ్ వాటర్ వర్క్స వద్ద గోదావరి జలాలను తీసుకొని ప్యూరిఫైడ్ చేసి నగరపాలక సంస్థ నగర ప్రజలకు శుద్ధి చేసిన తాగునీటిని అందిస్తుందన్నారు. నగర ప్రజలకు త్రాగునీటి సరఫరా చేసే అంశంలో పైప్ లైన్ మరమ్మతులు వంటి ఎటువంటి లోపాలు ఉన్న ముందుగానే ప్రజలకు తెలియజేయాలని ఆ విధంగా హెడ్ వాటర్ వర్క్స డిపార్ట్మెంట్ కు శాసనసభ్యులు సూచించారు. ఎన్డీఏ కూటమి ప్రజా ఆరోగ్య పట్ల శ్రద్ధ వహిస్తున్నామని,ఆరోగ్యవంతమైనరాజమహేంద్రవరానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా త్రాగునీటిని రెండు పూటలా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో ఎటువంటి అలసత్వానికి తావు లేకుండా అధికారులు వారికి కేటాయించిన విధులను అప్రమత్తంగా నిర్వహించాలన్నారు. ప్రస్తుతం వర్షాకాలం అయినందున ప్రజలందరూ త్రాగునీటిని తీసుకునే సమయంలో కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని కోరారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రేపు ఆగస్టు ఒకటో తేదీ ఉదయం ఐదు గంటల నుంచే ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. ఒక్క రోజులోనే నూరు శాతం పెన్షన్లు అందించే విధంగా అధికారులు చర్యలు చేపట్టారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కూడా ప్రవేశ పెట్టలేని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లను ఒకటవ తేదీ ఉదయం 5 గంటల నుంచి లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు. ఆగస్టు 15వ తేదీ నుండి పేదవాని ఆకలి తీర్చే విధంగా కేవలంరు. 5/– లకే భోజనం అందించే విధంగా అన్నా క్యాంటీన్‌నుప్రారంభించుకోనున్నామన్నారు. రాజమహేంద్రవరం తొలి దశలో మూడు సెంటర్లు ఏర్పాటు చేసుకోనున్నామని, ఇప్పటికేఈకేంద్రాల్లోమౌలికసదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా మలి విడతలో మరో రెండు కేంద్రాల్లో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసే విధంగాప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ఈ మేరకు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ గారు కూడా నూతనంగా ఏర్పాటు చేసే మరో రెండు అన్నా ఏర్పాటుకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. వివిధపనులనిమిత్తం ప్రజలు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి నిరంతరం రాజమండ్రి వస్తుంటారని ఆ సమయంలో క్యాంటీన్లో కేవలం రు.5/–లకే వారికి నాణ్యమైన భోజనాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు.అదేవిధంగా త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వంకల్పిస్తుందనిపేర్కొన్నారు. రాజమహేంద్రవరం నగరం విస్తీర్ణం పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని బ్రిటిష్ కాలం నాటి పైప్ లైన్లు స్థానములో నూతన పైపులైన్లు ఏర్పాటు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. ప్రజల యొక్క ఆరోగ్య భద్రతను కల్పించే దిశగా ఎన్డిఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ఈమేరకు నగరపాలకసంస్థఅధికారులతో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగాఇప్పటికే లాలా చెరువు వాంబే కాలనీలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి నూతన పైపులైను నిర్మాణానికి శంకుస్థాపన కూడా చేసుకోవడం జరిగిందన్నా రు. త్రాగునీటి పైపులైన్ నిర్మాణానికి ప్రభుత్వ అధిక ప్రాధాన్యకరిస్తు న్నామని, చేపట్టిన వర్కులు పెండింగు లేకుండా పూర్తిచేస్తామన్నారు. అవినీతికి తావు లేకుండా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గతంలో ఎవరైనా అవినీతి చేసినట్లు రుజువైతే చట్టం తన పని తాను చేసుకు పోతుందన్నారు.ప్రజలకుఉపయోగపడే ఏ కార్యక్రమములోనైనాఅవినీతిజరిగినా,అధికారులు అలసత్వం వహించిన ఉపేక్షించేది లేదని అటువంటి వారిపైప్రభుత్వంచర్యలు తీసుకుంటుం దని శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఈ..జి.పాండురంగారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.కె మదర్సా అలీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. చంద్రశేఖర్, ఏఈకే శ్రీధర్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాల దివ్యాంగుల హక్కుల పరిరక్షణపై అవగాహనా కార్యక్రమం




రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : బుధవారం తూర్పు గోదావరి జిల్లా న్యాయస్థాన ఆవరణలో గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గంధం సునీత అధ్యక్షతన బాల దివ్యాంగుల హక్కుల పరిరక్షణ కోసం వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థల వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బాల దివ్యాంగుల పరిరక్షణ కోసం వారికి సమకూర్చవలసిన సేవలు అనగా విద్యా, వైద్య ఆరోగ్యం మొదలైనవి అందించాలని, వాటికి దూరం కాకూడదని, వివిధ కారణాల చేత వారి హక్కులు పొందని యెడల సంబంధిత డిపార్ట్మెంట్ వారు వారికి చేయూత ఇవ్వాలని ప్రభుత్వం అందించే వివిధ పథకాలు వారికి అందించే దిశగా పిల్లల సంక్షేమం కోసం పని చేసే ప్రతి డిపార్ట్మెంట్ వారు వారికి సహకరించాలి అన్ని కోరారు. ఈ సమావేశంలో తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కె. ప్రకాష్ బాబు, 3 వ అధనపు జుడీష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ రమ్య, 7వ అధనపు జుడీష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ పి. బాబు, ఐ.సి.డి.ఎస్ పి.డి కె.విజయ కుమారి మానసిక వైద్య నిపుణులు డా. కర్రి రామరెడ్డి , ఉమడి తూర్పు గోదావరి జిల్లా విద్యా శాఖ, వైద్య శాఖ, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, ఎస్.సి, బి.సి, ఎస్.టి వెల్ఫేర్ అధికారులు పోలీసు అధికారులు,జిల్లా చైల్డ్‌ప్రొటెక్షన్‌యూనిట్, జువెనిలే న్యాయవాధులు, తదితర శాఖల అధికారులు,స్వచ్ఛందసంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## వాసవి అమ్మవారికి భక్తి శ్రద్దలతో సారె

- సారె సమర్పించిన ఆర్య వైశ్య మహిళా భక్త సమాజం



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న పిఠాపురం పట్టణంలో కొలువైయున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి స్థానిక వాసవి భక్త సమాజం మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి సారె సమర్పించారు. పిఠాపురం కోటగుమ్మం సెంటర్లో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆషాడ మాసం ముగింపులో భాగంగా బుధవారం స్థానిక శ్రీపాద శ్రీ వల్లభ మహా సంస్థానం నుండి మహిళలు పెద్ద ఎత్తున ఊరేగింపుగా పాల్గొని అమ్మవారికి సారే సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి భక్త సమాజం మరియు శ్రీ గీతా మహిళా సమాజం భక్తులు తీసుకు వచ్చిన వివిధ రకాల ఆహార పదార్ధాలు, పిండివంటలు అమ్మవారికి నివేదన చేసి అనంతరం భక్తులకు ప్రసాదం రూపంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి భక్తులు, ఆర్యవైశ్య ప్రముఖులు, పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న తీపర్రు వంతెన అప్రోచ్ రోడ్డును పరిశీలించిన మంత్రి దుర్గేష్



పెరవలి, మేజర్ న్యూస్ : నిడదవోలు నరసాపురం కాల్వ పై పెరవలి మండలం తీపర్రు వద్ద గల వంతెన అప్రోచ్ రోడ్డు గోడ భారీ వర్షాలకు కూలి పడింది. జూలై 31వ తేదీ బుధవారం రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఈ వంతెనను పరిశీలించి రోడ్డు మార్జిన్ కాలవలోనికి జారి పడిన ప్రదేశాన్ని గమనించారు. ఈ సందర్భంగా తీపర్రు గ్రామ ప్రజలు మంత్రి దృష్టికి ఈ వంతెన గురించి చెబుతూ వంతెన మీదుగా ప్రతిరోజు లారీలు బస్సులు కార్లు ఆటోలు మోటార్ సైకిల్ ప్రయాణిస్తూ ఉంటాయి. చుట్టు ప్రక్కల సుమారు 10, 15 గ్రామాల ప్రజలు ఈ వంతిన మీదుగా రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ఇటువైపు గ్రామాల ప్రజలు తణుకు వెళ్లాలంటే ఇదే దగ్గర దారి. అధిక వర్షాలు ఇంకా కురిస్తే ఏదైనా వాహనాలు కాలవలోనికి జారిపడే ప్రమాదం ఉంది. రాత్రి సమయాల్లో అనుకోని ప్రమాదాలు కూడా సంభవించవచ్చు అని ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ దృష్టికి తీపర్రు గ్రామ ప్రముఖులు తీసుకుని రావడంతో ఆయన వెంటనే వచ్చి ఇక్కడ పరిస్థితిని సమీక్షించి సంబంధిత ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడారు.ప్రస్తుతానికి ఈ సమస్యకు తాతకాలికంగా రక్షణ చర్యలు చేపట్టి రాబోయే వేసవిలో కాలువలు కట్టివేసిన అనంతరం శాశ్వత పటిష్ట చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు ప్రత్తిపాటి ప్రసాద్ కుమార్, బోగ వల్లి చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై కౌన్సిల్‌లో చర్చ - కోట కౌన్సిల్ సమావేశం



సామర్లకోట, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలు, అభివృద్ధి పానులపై జీరో అవర్‌లో కౌన్సిలర్‌లు రచ్చ చేశారు. సామర్లకోట మున్సిపల్ కౌన్సిల్ సమావేశం బుధవారం ఛైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. సమావేశంలో తొలుత జీరో అవర్ ను సభ్యులు కోరగా ఛైర్ పర్సన్ దానికి అనుమతించారు. దానితో కుళాయి చెరువులో అక్రమ చేపల వేట, జనరల్ ఫండ్ నిధులపై చర్యలకు కౌన్సిలర్ నేతల హరిబాబు డిమాండ్ చేశారు. బిపిఎల్ బకాయిలపై తక్షణ చర్యలు చేపట్టాలని, పట్టణంలో అన్ని వార్డులకు ప్రాధాన్యత నిస్తూ సమస్యలు పరిష్కరించాలని వైస్ ఛైర్మన్ ఊబా జాన్ మోజేష్ కోరారు. అలాగే కాకినాడ పైప్ లైన్ కు సంభందించి ఎలాంటి పన్నులు మున్సిపాలిటీకి రావడం లేదని ఆ విషయం పై అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టారని ప్రశ్నించారు. దానికి కమిషనర్ జె రామారావు వివరణిస్తూ గ్యాస్ పైప్ లైన్ ఏర్పాటుకు ఆర్ అండ్ బి అధికారులనుంచి అనుమతి పొందినట్టు యాజమాన్యం చెప్పిందన్నారు. అయితే సామర్లకోట పట్టణంలో ఎక్కడా ఎలాంటి లైనులు ఏర్పాటు చేయుడం గానీ, గ్యాస్ సరఫరా గానీ తాము చెయ్యడం లేదని సంభంధిత యాజమాన్యం వివరణ ఇచ్చినట్టు కమిషనర్ చెప్పారు. అలాగే పారిశుధ్య వాహనాల ఆయిల్ పేరుతో పలువురు నిధుల స్వాహ్ చేస్తున్నారంటూ కౌన్సిలర్ లాయర్ శ్రీను, కృష్ణ లు ఆగ్రహం వ్యక్తం చేశారు. వాహనాల ఆయిల్ బిల్లుల వివరాలు అందించాలన్నారు. ఇంకా 7వ వార్డు కౌన్సిలర్ జట్ల మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే రహదారి అత్యంత దారుణంగా ఉన్నందున దానిని నిర్మించాలని పలుమార్లు లెటర్ లు పెట్టినా దానిని నిర్మించడం లేదని ఇప్పటికైనా ఆ రహదారి నిర్మించకుంటే తాను ఆమరణ నిరాహార దీక్షకు పూనుకోనున్నట్టు హెచ్చరించారు. ఇంకా సమావేశంలో కౌన్సిలర్ కాళ్ళ రాజేశ్వరి మాట్లాడుతూ తమ వార్డులో పనిచేసే పారిశుధ్య కార్మికుడు మృతిచేందగా ఆయన స్థానంలో వేరే సిబ్బందిని నియమించలేదన్నారు. దానితో పారిశుధ్య పనులను తాము బయటి వ్యక్తులకు డబ్బులిచ్చి చేయించు కోవాల్సి వస్తుందని, ఈ కారణంగా తక్షణం తమ వార్డులో పారిశుధ్య కార్మికుని ఏర్పాటు చెయ్యాలని కోరుతూ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. కాగా జీరో అవర్ అనంతరం కౌన్సిల్ ఎజెండా లో మొదటి అంశాన్ని వాయిదా వెయ్యాలని వైస్ ఛైర్మన్ జాన్ మోసెస్ కోరుతూ మిగిలిన అంశాలను ఆమోదిస్తున్నట్టు చెప్పగా దానికి కౌన్సిలర్ జట్ల మోహన్ అభ్యంతరం తెలిపారు. అన్ని అంశాలపై చర్చ జరపాలని లేదంటే వాటిపై డీసెంట్ తెలుపుతానని చెప్పారు. అయినప్పటికీ మిగిలిన అంశాలను మెజారిటీ సభ్యులు ఆమోదం తెలపడంతో సమావేశాన్ని ఛైర్ పర్సన్ ముగించారు. ఈ సమావేశంలో అన్ని విభాగాల మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్ లు, కో అప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఆదిమూలం దంపతులు



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్:** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి ఆషాఢ మాస జాతర మహోత్సవాలు అత్యంతవైభవంగాదేవస్థానంఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి. దీనిలో భాగంగా నేటి దినపత్రిక ఎడిటర్ మరియు బ్యూరో ఆదిమూలం గంగాధరం,జ్యోతి దంపతులు అమ్మవారిని బుధవారం దర్శించుకున్నారు. ఆలయ అసిస్టెంట్ కమీషనర్ పర్యవేక్షణలో వేదపండితులు అమ్మవారి దర్శనం కల్పించి,వేద ఆశీర్వచనాలు అందజేసి, అనంతరం ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్(నాని),రాయవిజయ్‌కుమార్,సిబ్బంది కె.వి.డి. ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్, లోవ,శివ తదితరులు ఉన్నారు.

## తొలిరోజే 99శాతం పెన్షన్లు పంపిణీకి కృషి

- కమీషనర్ కె.వి.పద్మావతి



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో ఆగష్టు 1వ తేదిన ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పంపిణీకి పూర్తిస్థాయి ఏర్పాట్లు చేసినట్లు మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ గురువారం ఎన్‌టిఆర్ భరోసా పథకం క్రింద పెన్షన్ మొత్తాన్ని లబ్దిదారులకు ఇళ్ళ వద్దే అందించే ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు. పురపాలక సంఘ పరిధిలో 6143 పెన్షన్‌లకు గాను రూ.2కోట్ల 60 లక్షల రూపాయలు ఫించనుదారులకు ఆయా సచివాలయాల పరిధిలో సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## జనసేన నాయకులు బి.ఎన్.రాజుకు సన్మానం



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం జనసేన నాయకులు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బి.యన్ రాజును రాజవొమ్మంగి బైబుల్ మిషన్ ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా పాస్టర్ ఫెల్లో షిప్ కమిటీ బి.వి.రమణ మరియు దైవ సేవకులు ఘనంగా సన్మానించారు. దళిత సమాజ్ సేవ సంస్థ అధ్యక్షులు, జనసేన నాయకులు బి.ఎన్.రాజ్ సుమారు పదేళ్లుగా మా ఏజెన్సీ ప్రాంతంలో ఎన్నో సేవలు చేస్తూ పేదల పక్షాన పోరాడి మరెందరి కో సేవలందించిన బి.ఎన్.రాజుకి డాక్టరేట్ అవార్డ్ రావడం చాలా ఆనందంగా ఉందని, ఏజెన్సీ పాస్టర్లు వారిని శాలువా కప్పి పూల మాలతో సన్మానించారు. సన్మానించిన వారికి బి.ఎన్.రాజ్ ధన్యవాదాలు తెలియజేశారు. కుల మతాలకి అతీతంగా పనిచేస్తూ సమస్యలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని, వారి ద్వారా పలు సమస్యలు పరిష్కరిస్తారని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎం. వెంకటేశ్వరరావు మరియు రవీంద్ర బి.వి.రమణ, పాస్టర్లు ఎస్తేరురాణి, మనోహర్, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

### వరద బాధితులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది

- పుట్టి రమేష్ బాబు



**ఎటపాక,మేజర్‌న్యూస్ :** గోదావరి వరద బాధితులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎటపాక టీడీపీ మండల అధ్యక్షులుపుట్టి రమేష్‌బాబు అన్నారు. రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలం నెల్లిపాక గ్రామంలో ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజయ్ భాస్కర్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు పుట్టిరమేష్‌బాబు,ఏలూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పశువుల రైతులకు పశువుల దానా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు మాటాడుతూ వరద బాధితులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది అని, వరదల కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబానికి నష్ట పరిహారం ఇవ్వడం జరుగుతుంది అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడి వెంకటేశ్వరరావు, యమ్ఏహెచ్ఓ ఎటపాక మహేశ్వర్ రెడ్డి, ఏహెచ్ఏ రాజు, ఏహెచ్ఏ దుర్గ ప్రసాద్, టీహెచ్ఆర్ డిస్ట్రిబ్యూషన్ ఎట్ వెటరినరీ హాస్పిటల్ సిబ్బంది, టిడిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పరిపాలనపై మున్సిపల్ అధికారులు దృష్టి సారించాలి- ఛైర్‌పర్సన్



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పురపాలక సంఘంలో పరిపాలనపై మున్సిపల్ అధికారులు దృష్టి సారించాలని పెద్దాపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం కమీషనర్ కె.వి.పద్మావతి ఆధ్వర్యంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన జరిగింది. వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ మాట్లాడుతూ పురపాలక సంఘంలో అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టి, పూర్తిచేయాలని ఇంజనీరింగ్ సిబ్బందికి సూచించారు. కౌన్సిలర్ విజ్ఞపు రాజశేఖర్ మాట్లాడుతూ వారానికి ఒక్క సారి గ్యాంగ్‌వర్క్ నిర్వహించేవారని, అలాగే పారిశుధ్య సిబ్బంది డ్రెస్‌కోడ్ పాటించాలని కమీషనర్‌కు సూచించారు. వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ మాట్లాడుతూ శానిటేషన్ వర్కర్స్‌ను ఇష్టానుసారంగా మార్చవద్దని, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు సూచించారు. కౌన్సిలర్ ఆరెళ్ళ రాఘవ మాట్లాడుతూ శానిటేషన్ విషయంలో మెయిన్‌రోడ్‌తో పాటు వార్డులో కూడా నిర్వహించాలని తెలిపారు. కౌన్సిలర్ పప్పల దుర్గారావు మాట్లాడుతూ ఎవరైనా ఏమైనా పత్రికా విలేఖరులు వార్తలు వ్రాసేటపుడు వారి పేరుతో పాటు సంబంధిత అధికారుల వివరణ తీసుకుని, వార్తలు వ్రాయాలని కోరారు. 5వ వార్డు కౌన్సిలర్ విడదాసరి రాజా మాట్లాడుతూ తన వార్డులో ఎప్పటినుంచో వీధి లైట్లు సమస్య ఉందని దానిపై చర్యలు తీసుకోవాలని, అలాగే శ్మశాన వాటిక పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని తెలిపారు. విజ్ఞపు రాజశేఖర్ మాట్లాడుతూ టౌన్‌ప్లానింగ్ అధికారులు టిపిఎస్, టిపిఓ పూర్తిస్థాయిలో లేకపోవడంతో పట్టణంలో ఆక్రమణలు పెరిగిపోయాయని, వాటిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. 26వ వార్డు కౌన్సిలర్ యర్రా శ్రీనివాస్ మాట్లాడుతూ తన వార్డులో అభివృద్ధి పనులు పూర్తి స్థాయిలో నిర్వహించాలని, కొత్త కాలువను శుభ్రపరచాలని తెలిపారు. వీటిపై మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి తెలుపుతూ కౌన్సిల్ సభ్యులు లేవనెత్తిన సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. దీనిలో భాగంగా పలువురు కౌన్సిలర్లు ఆయా వార్డుల సమస్యలను లేవనెత్తారు. ఈ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ డిఇ ఆదినారాయణ, మేనేజర్ యు.జ్యోతిరాణి, ఆర్వో చంద్రశేఖరం, ఏఇ జీవకృష్ణప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదురాజు, సుభాషిణి, బత్తుల రవి, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల మేనేజ్‌మెంట్ కమీటీలకు 8న ఎన్నికలు

- డివైఇఓ వెంకటేశ్వరరావు



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెద్దాపురం డివిజన్ 11 మండలాల పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలల మేనేజ్ మెంట్ కమిటీల ఎన్నికలకు ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసినట్లు డివైఇఓ ఎన్.వెంకటేశ్వర రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో భాగంగా తెలుపుతూ తల్లితండ్రుల కమీటీల పేరును మేనేజ్‌మెంట్ కమిటీలుగా మార్పు చేసినట్లు తెలిపారు.

గత కమిటీల పదవీకాలం జూలైతో ముగియనుండడంతో ఆగష్టులో ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించడం జరిగిందని, కమిటీ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ సభ్యుల ఎన్నికలకు గురువారం ఉదయం 10 గంటలకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటలకు ఓటర్ల జాబితాను నోటీస్ బోర్డులో ఉంచుతారని, ఆగష్టు 5న ఉదయం 9 నుంచి 10 గంటల వరకు ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు స్వీకరిస్తారని, అదే రోజు సాయంత్రం 3–4 గంటల మధ్య తుది ఓటర్ల జాబితా ప్రకటిస్తారని, 8న ఎన్నికలు నిర్వహించడంతో పాటు అనంతరం ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి మొదటి సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, డివైఇఓ వెంకటేశ్వరరావు తెలిపారు.

# భారీ కొండచిలువ హల్ చల్



**అంబాజీపేట,మేజర్‌న్యూస్ :** స్థానిక కొర్లపాటివారిపాలెం ప్రధాన రహదారిలో మంగళవారం రాత్రి భారీ కొండచిలువ హల్‌చల్ చేసింది.రోడ్డు దాటుతుండగా స్థానికులు, ప్రయాణికులు గుర్తించారు. సుమారు 8 అడుగులు పొడవు ఉన్న కొండ చిలువను చూసి భయభ్రాంతులకు గురయ్యారు. అటుగా వెళుతున్న ఓ వ్యక్తి కొండ చిలువను హతమార్చడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

వరదలకు పాములు కొట్టుకు వస్తున్నాయని, నివాస ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలువురు పేర్కొంటున్నారు.

# వాహనం ఢీ కొనడంతో ప్రహరిగోడ ధ్వంసం



అంబాజీపేట, మేజర్ న్యూస్ : ఇరుసుమండలో బుధవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వాహనం ఢీ కొని ఆకుల రాంబాబుకు చెందిన డాబా ముందు భాగం ప్రహరీ ధ్వంసమైంది. భవనం పక్కనే ఉన్న విద్యుత్ స్థంభాన్ని ఢీ కొట్టడంతో స్థంబంతో పాటు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, వైర్లు ధ్వంసమయ్యాయి. ప్రధాన రహదరి పక్కనే ఉన్న ఈ భవనాన్ని లారీ ఢీ కొట్టి పరారవ్వడంతో ఆ ఇంటి యజమాని రాంబాబు వెంబడించినప్పటికీ ఆ లారీ ఆచూకి తెలియలేదని స్థానికులు తెలిపారు. నిద్రమత్తులో అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి ఉండటాడని స్థానికులు బావిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఎవ్వరికి ఎటువంటి ప్రమాదాలు జరగలేదు.

# ఈ నెల 5న స్వర్ణ దేవాలయం నందు తైలాభిషేక పండుగ



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం - సామర్లకోట పట్టణాల మధ్యలో గల బైబిల్ మిషన్ స్వర్ణదేవాలయం స్వస్థతశాల నుంది ఆగష్టు 5వ తేదిన తైలాభిషేక పండుగ నిర్వహించబడునని బైబిల్ మిషన్ జాయింట్ సెక్రటరీ రెవ.డా.జి.ఆర్. ఇమ్మానుయేల్ రాజ్, బైబిల్‌మిషన్ జాయింట్‌సెక్రటరీ శ్రీమతి జ్యోతిపుష్ప, పాస్టర్ జి.జాన్ మోజెస్‌దాస్‌లు తెలిపారు.ఈ సందర్భంగా వారు స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ 5వ తేది సోమవారం ఉదయం తైలాభిషేక పండుగ 6గంటలకు ప్రారంభమ గునని, ఈకార్యక్రమంలో వేలాది సంఖ్యలో రాష్ట్ర నలుమూలల నుండి విశ్వాసులు పాల్గొననున్నారని తెలిపారు. వచ్చిన వార్కి ప్రేమ విందు కలదని తెలిపారు.

# విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ విద్య ఎంతో కీలకం

- విద్యార్థులు ఎన్నుకున్న రంగంలో నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి
- మోడరన్ రూఫ్ మహిళ కళాశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్



**నిడదవోలు, మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించేందుకు నిర్దేశించుకున్న రంగంలో నాయకత్వపు లక్షణాలు పెంపొందించుకోవడానికి ఇంటర్మీడియట్ విద్య ఎంతో కీలకమని క్రమశిక్షణతో విద్యార్థుల తమ విద్యాభ్యాసాన్ని పూర్తి చేయాలని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మోడరన్ రూఫ్ మహిళ కళాశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విద్యార్థులు నిర్దేశించుకున్న రంగంలో పరిపూర్ణత చెంది ఉన్నత స్థానాలను అధిరోహించేందుకు ఇంటర్మీడియట్ విద్య ఎంతో కీలకమని ఆ దిశగా విద్యార్థులు క్రమశిక్షణతో విద్యాభ్యాసాన్ని పూర్తిచేసి ఎన్నుకున్న రంగంలో నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలన్నారు. ఇంటర్మీడియట్ దశలో మీరు ఏ సబ్జెక్టు తీసుకున్న రెండేళ్లు మీరు తీసుకునే శ్రద్ధ అలవర్చుకునే క్రమశిక్షణ రాబోయే 50 ఏళ్లు పాటు మీ భవిష్యత్తును తీర్చి దిద్దుతుందన్న లక్ష్యంతో మీరు విద్యనభ్యసించాలన్నారు. విద్యాపరంగా మీరు ఏ రంగంలో రాణించాలన్నా నాయకత్వ లక్షణాలను చాలా అవసరం, పదిమందితో మాట్లాడటం, కమ్యూనికేషన్స్ స్కిల్స్ పెంపొందించుకోవడం, సబ్జెక్టు మీద అవగాహన పెంచుకోవడం ఇంటర్మీడియట్ విద్యార్థి దశలో తప్పనిసరి అన్నారు. పేద విద్యార్థి విద్యను అభ్యసించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ ను ఉచితంగా అందిస్తుందన్నారు. విద్యార్థులు గైడ్స్ మీద ఆధారపడకుండా అధ్యాపకులు చెప్పిన ప్రతి అంశాన్ని పాఠ్యపుస్తకంలో చూసి నోట్స్ ప్రిపేర్ చేసుకోవడం వల్ల మంచి నాలెడ్జ్ పెరుగుతుందన్నారు. రాజకీయాలే కాకుండా ఏ రంగంలో ముందుకు వెళ్లాలన్న కమ్యూనికేషన్ స్కిల్స్ ఎంతో అవసరమని ఆ దిశగా ప్రతి విద్యార్థి కష్టపడి చదివి సమాజాభివృద్ధికి తమ వంతు తోడ్పాటు అందించాలని సూచించారు. ప్రస్తుతం విద్యార్థి దశలోనే పోటీతత్వం పెరిగిందని నేడు 95, 99 శాతం మార్కులు వస్తేనే వారిని సరైన విద్యార్థులుగా పరిగణించే మార్పులు వచ్చాయన్నారు. ఆ రోజుల్లో డిజిటల్ విధానం లేదని, నేడు మీకు డిజిటల్ ఎడ్యుకేషన్ విధానంతో పాటు కంప్యూటర్ నాలెడ్జ్ కూడా తోడ్పాటుగా ఉందని విద్యార్థులందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని పరిపూర్ణత చెందిన విద్యార్థులుగా ప్రథమ స్థానములోనే ఉండేలా ఈ రెండేళ్లు విద్యను అభ్యసించాలన్నారు .ఎన్నికల సమయంలో కళాశాల గోడను పడగొట్టారని నా దృష్టికి వచ్చిందని దానిని నిర్మించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కళాశాల అధ్యాపకులకు జీతాలు రావటం లేదని తన దృష్టికి తేవడం ఈ అంశంపై రేపు జరగబోయే క్యాబినెట్లో చర్చించి అధ్యాపకులకు జీతాలు వచ్చే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నేడు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ అందించే కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బి. గీతాంజలి, మున్సిపల్ చైర్మన్, భూపతి ఆది నారాయణ రావు, డివిఈవో, జే వి ఎస్ ఎస్, సుబ్రహ్మణ్యం, పిఓ, సర్వ శిక్ష అభియాన్, ఎస్. సుభాషిణి, వార్డు కౌన్సి లర్, శరీరా బేగం, ఎంఈఓ, ఏఎన్వి. గణేష్, కొమ్మిన వెంకటేశ్వరరావు, రంగా రమేష్, నీలం రామారావు,పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యాల కల్పనకు కృషి

- ఎమ్మెల్యే బండారు





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యాలు కల్పనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. బుధవారం వాడపల్లిలో వెలసిన కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామివారి దర్శన భాగ్యాన్ని భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనాలను కల్పించాలని ఆలయ డిసి భూపతిరాజు కిషోర్ కుమార్, స్థానిక నాయకులతో కలిసి గోశాల, వాహన పార్కింగ్ ప్రదేశం, క్యూ లైన్లు, అన్న సంతర్పణ ప్రాంతాలను పరిశీలించారు. అలాగే ఆలయంలో భక్తుల సౌకర్యార్థం చేపట్టి పలు అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బందితో విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని, శనివారం వేలాదిమంది భక్తులు తరలివస్తున్నందున వారికి తగ్గ వసతుల కల్పనకు కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం శ్రీవారిని దర్శించుకుని ఆశీర్వచనాలు పొందారు. ఆయన వెంట ఆకుల రామకృష్ణ, ముదునూరి వెంకటరాజు, కరుటూరి నరసింహరావు, ముళ్ళపూడి భాస్కరరావు, కాయల జగన్నాథం తదుతరులు ఉన్నారు.

# విఆర్ఓకి ఘన సత్కారం



**అల్లవరం, మేజర్‌న్యూస్ :** కోమరిగిరిపట్నం గ్రామ రెవిన్యూ అధికారి పెనుమాల వెంకటేశ్వరరావు బుధవారం పదవీ విరమణ సందర్భంగా అల్లవరం తహసీల్దార్ కార్యాలయం వద్ద విఆర్ఓ లు, రైతులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. విఆర్ఏ గా బాధ్యతలు స్వీకరించి విఆర్ఓ గా పదోన్నతి పొంది 38 సంవత్సరాలు విధులు నిర్వహించారు. విధుల్లో అంకితభావంతో పని చేసి ప్రజలకు, రైతులకు, ఎటువంటి విబేదాలు లేకుండా విధులు నిర్వహించి ప్రజలు మన్నలను పొందారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సునీల్ కుమార్, రిటైర్డ్ తహసీల్దార్ పాము సుబ్బారావు, వడ్డి సత్యవతి, అప్పారావు, సర్పంచ్ రాకాపు విజయ లక్ష్మి, దాట్ల గోపిరాజు, మాజీ ఏఎంసి చైర్మన్ గుణిశెట్టి చినబాబు, రిటైర్డ్ ఆర్ఐ సూరిబాబు, ఎంపీటీసీ పెచ్చేట్టి వెంకటేశ్వర్లు, ఆర్ఐ దుర్గ శ్రీనివాస్, కడలి రామకృష్ణ, గుర్రం ఏసుబాబు, కొమ్మూరి సత్తిబాబు, బల్ల సత్యనారాయణ, మెట్ల బాబీ, నిమ్మకాయల శేఖర్, ఆకుల మధు, విఆర్ఓ లు, రైతులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆగస్టు నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీకి సర్వం సిద్ధం

- జిల్లాలో 2.77 లక్షల మందికి రూ.116.77 కోట్ల పింఛన్ సొమ్ము పంపిణీకి పటిష్ట ఏర్పాట్లు.
- సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్దే పింఛన్ సొమ్ము అందజేత
- తొలిరోజు నూరు శాతం పింఛన్ల పంపిణీకి అధికారులు కృషి చేయాలి - జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ వెల్లడి

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆగస్టు 1న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సామాజిక భద్రత కింద జిల్లాలో ఎన్టీఆర్ భరోసా ఆగస్టు నెలలో అవ్వ తాతలకు, దివ్యాంగులకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఇతర పింఛనుదారులకు ఆగస్టు 1న సొమ్ము ఇచ్చేందుకు సర్వం సిద్ధం చేశామన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో ఆగస్టు నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కింద 2,77,594 మందికి రూ.116.77 కోట్లు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా గత జూలై నెలలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఎన్టీఆర్ భరోసా పేరుతో 17 రకాల పింఛన్ల పంపిణీ చెపట్టగా జిల్లాలో 99.06 శాతం పంపిణీని సకాలంలో పూర్తి చేసామన్నారు. గత జూలై నెల మాదిరిగానే ఆగస్టు ఒకటవ తేదీన గురువారం ఉదయం 7 గంటల నుంచే సచివాలయం సిబ్బంది పింఛన్ దారులకు తమ ఇంటి వద్దనే సొమ్ము అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇందుకు కిందిస్థాయి సిబ్బందికి స్పష్టమైన సూచనలు తెలియజేసామన్నారు.

**జిల్లాలో మండలాల వారీగా పెన్షన్‌దారులు సంఖ్య, పంపిణీ చేయబడుతున్న సొమ్ము వివరాలు :** గండేపల్లి మండలం 8522 పెన్షన్‌లకు గాను 3.63 కోట్లు, గొల్లప్రోలు మండలం 7814 పెన్షన్ లకు గాను 3.31 కోట్లు, గొల్లప్రోలు అర్బన్ 2943 పెన్షన్‌లకు గాను 1.24 కోట్లు, జగ్గంపేట మండలం 12,208 పెన్షన్‌లకు గాను 5. 23 కోట్లు, కాజులూరు మండలం 10,137 పెన్షన్‌లకు గాను 4.19 కోట్లు, కాకినాడ రూరల్ 18,294 పెన్షన్లకు గాను 7.65 కోట్లు, కాకినాడ అర్బన్ 30,304 పెన్షన్లకు గాను 12.82 కోట్లు, కరప మండలం 11,526 పెన్షన్లకు గాను 4.82 కోట్లు, కిర్లంపూడి మండలం 11,340 పెన్షన్లకు గాను 4.83 కోట్లు, కోటనందూరు 7,879 పెన్షన్లకు గాను 3.33 కోట్లు, కొత్తపల్లి 12,730 పెన్షన్లకు గాను 5.23 కోట్లు, పెదపూడి మండలం 10,574 పెన్షన్లకు గాను 4.31 కోట్లు, పెద్దాపురం 11,800 పెన్షన్లకు గాను 4.93 కోట్లు, పెద్దాపురం అర్బన్ 6,143 పెన్షన్లకు గాను 2.59 కోట్లు, పిఠాపురం 11,259 పెన్షన్లకు గాను 4.67 కోట్లు, పిఠాపురం అర్బన్ 5,767 పెన్షన్ల గాను 2.43 కోట్లు, ప్రత్తిపాడు 11,786 పెన్షన్లకు గాను 4.98 కోట్లు, రౌతులపూడి 8,083 పెన్షన్ల గాను 3.43 కోట్లు, సామర్లకోట మండలం 11,792 పెన్షన్లు గాను 4.91 కోట్లు, సామర్లకోట అర్బన్ 6,431 పెన్షన్లకు గాను 2.73 కోట్లు, శంఖవరం 7,698 పెన్షన్లకు గాను 3.23 కోట్లు, తాళ్ళరేవు 11,582 పెన్షన్లకు గాను 4.84 కోట్లు, తొండంగి మండలం 12,638 పెన్షన్లకు గాను 5.34 కోట్లు, తుని మండలం 12,345 పెన్షన్లకు గాను 5.27 కోట్లు, తుని అర్బన్ 5,455 పెన్షన్లకు గాను 2.34 కోట్లు, ఏలేశ్వరం మండలం 6,774 పెన్షన్లు గాను 2.88 కోట్లు ఏలేశ్వరం అర్బన్ 3,770 పెన్షన్లకు గాను 1.60 కోట్లు. జిల్లా మొత్తం మీద 2,77,594 పెన్షన్లకు గాను రూ.116.77 కోట్లు ఆగస్టు 1వ తేదీన పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అట్టి ప్రకటనలో వివరించారు. పెన్షన్ పంపిణీకి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగిందని ఆయన తెలిపారు.జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ తొలిరోజే నూరు శాతం పంపిణీ చేసేలా అధికారులు.. కింది స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుని పింఛన్ల పంపిణీ విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

## నేడు మంత్రి పార్థసారథిచే పెన్షన్ల పంపిణీ

**నూజివీడు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రివ కొలుసు పార్థసారధి ఆగష్టు, 1వ తేదీ ఉదయం 5 గంటలకు విజయవాడ నుండి బయలుదేరి, 6 గంటలకు ముసు నూరు మండలం కాట్రేని పాడు చేరుకొని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తారు. అనం తరం 7.45 ని.లకు కాట్రేనిపాడు నుండి బయలుదేరి 8 గంటలకు గోపవరం చేరుకొని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తారు. అనంతరం 10 గంటలకు గోపవరం నుండి బయలుదేరి 10. 15 ని.లకు నూజివీడు రూరల్ మండలం అన్నవరం చేరుకుని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తారు. అనంతరం అన్నవరం నుండి 11.15 ని.లకు బయలుదేరి 11.30 ని.లకు నూజివీడులోని మార్కెట్‌యార్డ్ చేరుకొని అధికారులతో వివిధ అంశాలపై చర్చిస్తారు.

## ఎమ్మెల్యే నాయకర్‌తో జనసేన తూ.గో. జిల్లా మత్స్యకార విభాగం సభ్యుల భేటీ

**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** శాసన సభ్యులు, జనసేనపార్టీ రాష్ట్ర మత్స్యకార వికాశ విభాగం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మిడి నాయకర్ ను జనసేనపార్టీ తూర్పుగోదావరి జిల్లా, మత్స్యకార విభాగం సభ్యులుఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం మొదటిసారిగా జనసేనపార్టీ మత్స్యకార వికాశ విభాగం ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే నాయకర్‌ను కలిసి ఘనంగా సన్మానించారు.

బుధ వారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో జనసేనపార్టీ ని బలపచడానికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వంకా కొండ బాబు, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు మల్లాడి రాజు, మత్స్యకార విభాగం రాష్ట్ర కార్యదర్శి మైల శివకుమార్, పెమ్మాడి కిరణ్ కుమార్, తూర్పుగోదావరి జిల్లా మత్స్యకార విభాగం నాయకులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

- జిల్లాలో 2,31,874 మంది పెన్షన్ దారులు
- రూ.97.26 కోట్లు

**భీమవరం,మేజర్ న్యూస్:** జిల్లాలోని పింఛనుదారులందరికీ ఆగస్ట్ 1వ తేదీనే పింఛన్లు పంపిణీ నూరు శాతం పూర్తిచేయాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.జిల్లాలో ఆగష్టు 1న ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్ల పంపిణీ లబ్దిదారులకు ఇంటివద్దనే చెల్లించడానికి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను చేసిందన్నారు.

ఆగస్ట్ 1వ తేదీ ఉదయం 6.00 గం.ల నుంచి పింఛన్లు పంపిణీ కావాలన్నారు.మొదటి రోజే నూరు పంపిణీ పూర్తి చేయాలన్నారు.ఈ విషయాన్ని ప్రతి గ్రామం,వార్డులోముందస్తు ప్రచారం చేపట్టాలని అన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లే అవకాశం ఉన్నందున, పింఛన్ల పంపిణీపై వారికి ముందస్తు సమాచారం అందించాలని సూచించారు.

# ఉద్యోగ విరమణ చేసిన పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఘన సత్కారం



కాకినాడ,మేజర్‌న్యూస్ : ఉద్యోగ విరమణ చేసిన పోలీసు అధికారులు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఘనంగా సత్కరించారు. జిల్లా పోలీసు శాఖలో సుదీర్ఘ ఉద్యోగ విధులు నిర్వహించి 31.07.2024 వ తేదీకి రిటైర్ అయిన ఇద్దరు ఎస్ఐ లు మరియు నలుగురు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లును బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఆత్మీయ సత్కారం చేసి అభినందించారు. పదవీ విరమణచేసినఅధికారులభవిష్యత్తుజీవితం ఆనందోత్సాహాలతో,సుఖసంతోషాలతో,ఐశ్వర్య ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో చిరకాలం జీవించాలనిఆకాంక్షించారు.ప్రభుత్వంనుండిరావాల్సినఉద్యోగ విరమణ ప్రయోజనాలను అతి త్వరగా ఇచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీసు కార్యాలయ పరిపాలనా అధికారిని జిల్లా ఎస్పీ ఆదేశించడం జరిగింది.ఈ సన్మాన కార్యక్రమంలో ఎస్పీతో అడిషనల్ ఎస్పీ పరిపాలన ఎం.జె.వి. భాస్కర రావు, అడిషనల్ ఎస్పీ ఎస్ఈబీ శ్రీలక్ష్మి, పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు ఉద్యోగ విరమణ చేసిన సిబ్బంది కుటుంబ సభ్యులు వున్నారు.ఉద్యోగ విరమణ చేసిన వారి వివరాలు..ఇంద్రపాలెం పిఎస్ సబ్‌ఇన్స్పెక్టర్ పి.వెంకటేశ్వరరావు, డిఎస్‌బి, కాకినాడ సబ్ ఇన్స్పెక్టర్ వి. సూర్యప్రసాద్; 2428,గండేపల్లి పోలీస్ స్టేషన్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ కె. వరకుమార్; 2247, కాకినాడ ట్రాఫిక్ 2 పోలీస్ స్టేషన్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ టి.ప్రకాశం; 634, యు.కొత్తపల్లి పోలీస్ స్టేషన్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ వి.దుర్గారావు;2485; కాకినాడ 2 టౌన్‌లా & ఆర్డర్ పోలీస్ స్టేషన్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం.డి. షరీఫ్.

# గృహ నిర్మాణ శాఖ అధికారులపై ఎమ్మెల్యే అగ్రహం



- ఎస్ఈబి పనితీరు మెరుగు పరుచుకోవాలి : బొలిశెట్టి

**పెంటపాడు,మేజర్ న్యూస్:** ప్రభుత్వంలో నిధుల కొరత కారణంగా గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి ప్రజలందరూ సహకరించాలని శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. పెంటపాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన ప్రసంగించారు.గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం పంచాయతీలు,ఎస్,ఎస్టీ సబ్ ప్లాన్,14వ ఆర్థిక సంఘం నిధులు దారి మళ్లించడం గ్రామ పంచాయతీల పాలిట శాపమైందన్నారు. పంచాయతీలో నిధులు లేక కనీస సౌకర్యాలు కల్పించలేక గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు దిష్టి బొమ్మలుగా మార్చిన ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా గ్రామాభివృద్ధికి ఎవరు ముందుకు వచ్చిన ప్రజలందరను భాగస్వాములను చేసి తాను కూడా భాగస్వామిని అవుతానని సొంత నిధులతో కొంతైనా అభివృద్ధి చేద్దామని తనకు సహకరించాలని ప్రజా ప్రతినిధులను కోరారు. తాను శాసనసభ్యుడునైన తర్వాత అందరూ మంత్రుల చుట్టూ తిరిగితే తాను మాత్రం అధికారుల చుట్టూ తిరిగి ఇప్పటికే 20 కోట్ల వరకు నిధులు మంజూరు చేయించానని తెలిపారు.హౌసింగ్ అధికారులపై ఆయన మండిపడ్డారు. గత ప్రభుత్వంలో మండలంలో ఏర్పాటు చేసిన 26 లేఅవుట్లలో జగనన్న కాలనీల పేరుతో స్థలాలు అందించి కనీస సౌకర్యాలను కల్పించకుండా ఏం చేశారని ఆయన నిలదీశారు. అధికారులందరూ స్వలాభం చూసుకోకుండా పనిచేయాలంటే ఇక్కడ పని చేయవచ్చునని లేదంటే ఇక్కడి నుంచి వెళ్ళిపోవచ్చు అని అన్నారు. ఎస్ఈబి డిపార్ట్మెంట్‌ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పనితీరును మెరుగు పరుచుకోవాలని సూచించారు. మీ అలసత్వం వల్ల యువకుల ప్రాణాలు సైతం బలవుతున్నాయని దీనికి పెంటపాడులో జరిగిన ప్రమా దమే ఉదాహరణగా చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ,దాసరి హైమావతి, ఇన్చార్జి ఎమ్మార్వో యూ వెంకటేశ్వర్లు, ఎండిఓ బాలాజీ, జడ్పిటిసి ఉప్పులూరు వరలక్ష్మి, ఎంఈఓ ఎం శ్రీనివాస్ ఏవో పార్థసారథి, ఎలక్ట్రికల్ ఏఈ పెద్దరాజు,తదితరులు పాల్గొన్నారు.

# నేడు 2 లక్షల 66 వేల 867 మందికి పెన్షన్లు పంపిణీ

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లాలో ఆగష్టు, 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను 2 లక్షల 66 వేల 867 మందికి 113.99 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. ఏలూరు జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ఆగష్టు, 1వ తేదీ ఉదయం 6 గంటల నుండి ప్రారంభమవుతుందని, గ్రామ,వార్డ్ సచివాలయాలు సిబ్బంది పెన్షన్ దారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లను అందిస్తారన్నారు. 1వ తేదీనే నూరు శాతం పెన్షన్ల పంపిణీకి పూర్తి స్థాయి ఏర్పాట్లు చేశామని, ఇందుకోసం 5187 మంది సచివాలయ, ఇతర ప్రభుత్వ సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. అనివార్య కారణాలతో ఆగష్టు, 1వ తేదీన పెన్షన్ తీసుకోనివారికి 2వ తేదీన అందించడం జరుగుతుందన్నారు.

## వేట్లపాలెం పాఠశాలలో ఎంఈవో - 1 తనిఖీలు



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** సామర్లకోట మండలంలోని వేట్లపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల బి2 ను మండల విద్యాశాఖ అధికారి వైశివరామకృష్ణయ్య బుధవారం పరిశీలించారు. పాఠశాలలో అమలవుతున్న విద్యా ప్రవేశ కార్యక్రమాల అమలను గూర్చి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పఠన నైపుణ్యాలను, రాత నైపుణ్యాలను ప్రతి తరగతికి వెళ్లి ఆయన పరిశీలించారు. విద్యార్థుల వర్క్ బుక్ కరెక్షన్స్, టెక్స్ట్ బుక్ కరెక్షన్స్, సిలబస్ పరిశీలించారు. ప్రధానంగా ప్రాథమిక పాఠశాలలో ప్రతి విద్యార్థి తెలుగు, ఇంగ్లీష్ లోనీ అంశాలను చదవాలని, రాయాలని దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకునేలా ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం నాణ్యతను పిల్లలందరివి అకడమిక్ స్టాండర్డ్స్ పరిశీలించి పలుసూచనలు చేశారు. అనంతరం పాఠశాల పరిసరాలను మరుగుదొడ్లను ఎంఈవో పరిశీలించారు.ఈకార్యక్రమంల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. లిగోచాల పాఠశాలలో ఎంఈఓ2 తనిఖీలు సామర్లకోట మండలంలోని గొంచాల గ్రామములోని నెంబర్ 1 ప్రాథమిక పాఠశాల యందు మధ్యాహ్న భోజన పథకమును ఎంఈఓ2 పి. పుల్లయ్య పరిశీలించడం జరిగింది. మెనూ ప్రకారం సర్వ చేయడం జరిగినది అదేవిధంగా టాయిలెట్స్ ను కూడా పరిశీలించడం జరిగినది.

## ఎమ్మెల్యే పంతం దంపతులకు ఘన సన్మానం





**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ రూరల్ ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలుపొందిన జనసేన ఎమ్మెల్యే పంతం నానాజీ దంపతులను బుధవారం ఘనంగా సన్మానించారు. మండలంలోని ఇంద్రపాలెం గ్రామం పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి కళ్యాణ మండపం నందు కాకినాడ రూరల్ జనసేన పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, అరుణ దంపతులకు నిర్వహించిన సన్మాన సభ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పార్టీ కేడర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ రూరల్ జనసేన పార్టీ మండల కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు చెప్పారు.

## ఏలూరు డిఎస్‌పిగా శ్రావణ్ కుమార్

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు టౌన్ డిఎస్పీగా డి.శ్రావణ్ కుమార్ ను ప్రభుత్వం నియమించింది.

## అనారోగ్య పీడితునికి ఆర్థిక సహాయం

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య( చంటి) ఆదేశాల మేరకు 3 డివిజన్‌లో దీర్ఘ వ్యాధితో బాధపడుతున్న బుజ్జా మోహన్ రావుని. బాగోగులు తెలుసుకొని ధైర్యం చెబుతూ ధన సహాయం చేసిన మావుళ్ళపల్లి పార్థసారది.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ చోడే వెంకటరత్నం.,ఇంకుల రూపేష్,పట్నాల మోహన్,పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.